RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 18 ‖ గుంటూరు ‖ గురువారం, మే 22, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# ఏపీలోని పేదలకు గుడ్ న్యూస్.. దసరాకు ఇళ్లు..!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు శుభవార్త వినిపించింది. టిడ్కో ఇళ్లను దసరాకు లబ్ధిదారులకు అందించనున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. వైసీపీ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరిగిందని మంత్రి మండిపడ్డారు. అయితే ఎంత ఖర్చైనా సరే మహిళలకు టిడ్కో ఇళ్లు అందించాలనే చంద్రబాబు ఆదేశాలతో టిడ్కో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసినట్లు వివరించారు. దసరాకు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని.. గృహప్రవేశాలు చేయిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. అలాగ విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరాకు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ. 7000 కోట్లు కావాలని మంత్రి వివరించారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారని నారాయణ మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014-2019 మధ్య సుమారుగా ఏడు లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించామన్న మంత్రి నారాయణ.. వైసీపీ అధికారంలోకి రాగానే ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయని విమర్శించారు. 2 లక్షల టిడ్కో ఇళ్లను కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అయితే ఎంత ఖర్చయినా సరే మహిళలకు టిడ్కో ఇళ్లు అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని.. ఈ క్రమంలోనే ఈ దసరాకి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని నారాయణ వెల్లడించారు. మరోవైపు పేదలకు సరసమైన ధరలోనే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌లో టిడ్కో పేరుతో ఈ కార్యక్రమాన్ని 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, తక్కువ ఆదాయ వర్గాలకు 300, 365, 430 చదరపు అడుగుల పరిమాణాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నారు. 300 చదరపు అడుగుల ఇళ్లను పేదలకు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే 365 చదరపు అడుగుల ఇళ్లకు రూ. 4 లక్షలు, 430 చదరపు అడుగుల ఇళ్లకు రూ. 4.65 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో రూ. 3 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రూపంలో అందించనున్నాయి. %జష్ట్రుఅఁతీఖుఎఖఎబ ఖీశీఁ నావఎతీవ%: చంద్రబాబు ఆరోగ్య రహస్యం.. ఆయన మాటల్లోనే..2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వం 7,01,481 టిడ్కో ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి పొందింది. వీటిలో 3,13,832 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా.. 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణం ఆలస్యమైందని ఆరోపణలు ఉన్నాయి. ఇక 2023 నాటికి 2.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా., భూమి సమీకరణ, మౌలిక సదుపాయాల కొరత వల్ల మిగతా చోట్ల టిడ్కో ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అయితే 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం 2025 జూన్ 12 నాటికి 1.18 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ. 102 కోట్ల నిధులను బ్యాంక్ బకాయిల కోసం విడుదల చేసింది. ఇక టిడ్కో ఇళ్లను గేటెడ్ కమ్యూనిటీలుగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వం ఆలోచన. ఇందులో పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాళ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు ఉంటాయి.




# ప్రజాపాలన పర్సంటేజీల పాలనగా మారింది

- తమ అవినీతి కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమీషన్ నోటీసుల డ్రామా
- కమిటీల పేరుతో, కమిషన్ ల పేరుతో కాలయాపన
- ఆరు గ్యారంటీల అమలను పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్
- చూస్తూ ఊరుకోం
- పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది
- అందులో భాగంగానే కెసిఆర్ గారికి నోటీసులు
- -నల్లగొండలో మీడియాతో కేటీఆర్



హైదరాబాద్ :పదిహేడు నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమిషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం కమిషన్ తో కేసీఆర్ గారికి నోటీసులు ఇప్పించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని కేటీఆర్ విమర్శించారు. 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఈ ప్రభుత్వంలో ఏ పని జరగదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే బహిరంగంగా చెపుతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్ కు నోటీసులు వచ్చాయని మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూది పింజలు లాగా తేలిపోతాయన్నారు. దేశంలోని న్యాయవ్యవస్థ మీద తమకు అపార గౌరవం ఉందన్న కేటీఆర్, ముమ్మాటికి ధర్మం గెలుస్తుందన్నారు. తెలంగాణకు మేలు చేసిన వారిని దేవుడు కాపాడుతాడన్న నమ్మకం ఉందన్నారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు నల్లగొండకు వెళ్లిన కేటీఆర్, అక్కడ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కమీషన్ల కోసం కక్కుర్తి పడడంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు ఆ నిర్మాణ సంస్థ మీద చర్యలు తీసుకోలేదు. కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. వట్టెం పంప్ హౌస్ మునగడం, పెద్దవాగు ప్రాజెక్టు రెండుసార్లు కొట్టుకుపోవడం మీద కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపలేదన్న కేటీఆర్, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్బీసి టన్నెల్ కూలి 3 నెలలు గడుస్తుంటే అందులో నుంచి శవాలను తీసే సోయి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అసలు ఆ టన్నెల్ ఎందుకు కూలిందో చెప్పే తెలివి ముఖ్యమంత్రికి, మంత్రులకు లేదన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటే ఈ మూడు నెలల కాలంలో మంగళ గ్రహం నుంచి కూడా మనుషులను తిరిగి తెచ్చేదని చెప్పారు. కానీ ఈ చేత కానీ ప్రభుత్వానికి టన్నెల్ నుంచి చనిపోయిన వారి శవాలు తెచ్చే శక్తి లేదు.

కమిటీల పేరుతో, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలను పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని కేటీఆర్ హెచ్చరించారు. నెలకు 2,500 రూపాయలు ఎప్పుడు ఇస్తావని అడుగుతున్న కోటి 68లక్షల మంది ఆడబిడ్డల తరపున, తులం బంగారం ఏది అని అడుగుతున్న ఆడపిల్లల తల్లిదండ్రుల తరపున, నెలకు 4000 రూపాయల పెన్షన్ ఎప్పుడిస్తావని అడుగుతున్న పెద్దమనుషుల తరపున ప్రభుత్వంతో బీఆర్ఎస్ కొట్లాడుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతీ హామీని అమలుచేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. హామీలు అమలుచేయకుండా డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే చిల్లరమల్లర ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

## ఫసల్ బీమా యోజన అమల్లోకి తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయండి

**రాష్ట్రంలో సన్నకారు, చిన్న కారు, రైతుల సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



న్యూ డిల్లీ మే 21 : తెలంగాణ రాష్ట్రంలో సన్నకారు, చిన్న కారు, రైతులు పడుతున్న ఇక్కట్లను ఎదురవుతున్న , పలు సమస్యలను, కేంద్ర వ్యవసాయ శాఖ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఢిల్లీలోని కృషి భవన్ లో కలిసి వివరించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించడం వలన వ్యవసాయ పంటలకు, వాణిజ్య పంటలకు, ధాన్యానికి, పసుపుకి, పత్తికి, మిర్చికి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకుండా పోతోందని వాపోయారు ఫసల్ బీమా యోజన అమల్లో తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఖరీఫ్ రబీ సీజన్లలో ఎరువుల కృత్రిమ కొరతలు సృష్టించడానికి కొంతమంది వ్యాపారులు కల్తీ విత్తనాలు అమ్మకాల వల్ల రైతులకు నష్టం జరుగుతుందని వారికి వివరించారు వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో కూడుకున్న నోడల్ ఆఫీసర్ని ఒకరిని ఏర్పాటు చేయాలని సందర్భంగా వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్ని కోరారు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న సబ్సిడీలను ఎత్తివేసారని %ూవీ ఖఖూఖవీ% పియం కుసుం పథకాన్ని అమలు జరపకుండా నీరుగారిస్తున్నారని వారికి తెలియజేశారు , రైతు రుణమాఫీ సరిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ఇంకా వేలాది రైతులు రుణగ్రస్తులుగానే మిగిలారని కొత్తగా పరపతి వ్యవసాయ రుణాలు ఇవ్వటానికి ఏ బ్యాంకులు కూడా ముందుకు రావటం లేదు అన్న విషయాన్ని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చి గ్రామీణాభివృద్ధిపై, వ్యవసాయంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని కోరారు

# ఏడో రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కరాలు

హైదరాబాద్, మే 21 : చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సరస్వతి పుష్కరాల్లో సరస్వతి హారతి ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ సరస్వతి హారతిని ప్రభుత్వం ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తోంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌడ) సరస్వతిగా



ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే భౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.

అక్కడ అలా ఇక్కడ ఇలా...

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు. హా ఏడో రోజున ..?

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆధ్యాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత.

గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిధ్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవాహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

## ముందస్తు ఋతుపవనాలపై జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసిన ప్రభుత్వం

**మార్గదర్శకాలను విడుదల చేసిన విపత్తుల శాఖ**

హైదరాబాద్, మే 21 :: ప్రస్తుత వర్షా కాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు.. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోక పోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోకి పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని SDRF బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 NDRF బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు NDRF బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని NDRF కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

## రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ డిమాండ్**

హైదరాబాద్: రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఎత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పొరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# సంపాదకీయం

## నిర్లక్ష్యపు మంటల్లో బూడిదైన జీవితాలు

హైదరాబాద్ నగరంలోని చార్మినార్ సమీపంలో సందడిగల గుల్జార్ హౌజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం కేవలం ఒక దుర్ఘటన కాదు. అది వ్యవస్థాగత వైఫల్యాలకు, బాధ్యతారాహిత్యానికి, సమాజంలో పాతుకు పోయిన నిర్లక్ష్యపు ధోరణికి నిలువెత్తు నిదర్శనం. ఈ ప్రమాదంలో పదిహేడు మంది మరణించడం, అందులో ఏడేండ్లలోపు పిల్లలు ఉండడం, ఒక గుజరాతీ బనియా కుటుంబానికి చెందిన ముగ్గురు క్షణాల్లో కాలి బూడిదవ్వడం అత్యంత విషాదకరం. వారి కలలు, ఆశలు, జీవితాలు ఆ మంటల్లో కలిసిపోయాయి. ఈ దుర్ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూనే, ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను మానవీయ కోణంలో విశ్లేషిస్తూ, విమర్శనాత్మక దృష్టితో పరిశీలించాల్సిన సమయమిది. వార్తాపత్రికలు, న్యూస్‌చానెళ్లు, యూట్యూబ్ వీడియోల్లో చూసిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఇరుకైన ప్రవేశ ద్వారం, అగ్నికీలలు నలువైపులా వ్యాపి స్తుండగా ప్రాణాల కోసం ఆర్తనాదాలు, సహాయం కోసం నిస్సహాయంగా ఎదురు చూపులు మనసులను కలచివేస్తాయి. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, అనేక తప్పిదాల పరంపర. అనుమతులు లేకుండా నిర్మించిన షాప్ కమ్ రెసిడెన్షియల్ భవనం, షాపు గుండానే రాకపోకలు సాగించే మార్గం, అగ్ని ప్రమాదాలను నివారించే కనీస చర్యలు కూడా లేకపోవడం – ఇవన్నీ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట.ఇక్కడ భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను మాత్రమే చూడడం లేదు. ఒక కుటుంబం భద్రతపై, వారి ప్రాణాలపై చూపిన నిర్లక్ష్యాన్ని కూడా చూస్తున్నాం. జ్యువలరీ, పెరల్స్ వంటి అత్యంత విలువైన వ్యాపారం నిర్వహిస్తున్నా, కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం వారి ఆలోచనా విధానాన్ని ప్రశ్నిస్తోంది. డబ్బు సంపాదనే పరమావధిగా భావించి, మనుషుల ప్రాణా లకు విలువనివ్వని ఇలాంటి ధోరణి సమాజానికి ఎంత ప్రమా దకరమో ఈ ఘటన తెలియజేస్తోంది.

"జుగాడ్ కి జిందగీ" అనే ఒక రకమైన తాత్కాలిక, నిర్లక్ష్యపు జీవన విధానం సమాజంలో చాలా మందికి అలవాటుగా మారిపోయింది. చట్టాలను, నిబంధనలను పట్టించు కోకుండా, ఏదో ఒక విధంగా తమ పనిని పూర్తి చేసుకోవాలనే ఆలోచన చాలా ప్రమాదకరం. నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించడం, సమాజంతో సంబంధం లేకుండా తమ ప్రపంచంలో తాము బతకడం, ప్రమాదాలపై కనీస అవగాహన లేకపోవడం, ప్రభుత్వ వ్యవస్థను తక్కువగా చూడడం వంటివి వారి నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నాయి. ప్రభుత్వం సరిగా స్పందించలేదని వారు చేసిన వ్యాఖ్య వారి బాధ్యతారాహిత్యాన్ని మరింత స్పష్టం చేస్తోంది. తమ తప్పుల వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించకపోవడం వారి బాధ్యతా యుతమైన నిర్లక్ష్యానికి నిదర్శనం.ప్రమాదం ఎప్పుడూ దురదృ ష్టకరమైనదే. కానీ, ఇది మానవ తప్పిదాల ఫలితం. ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం మానవత్వం దృష్ట్యా మంచిదే అయినా, ఈ ప్రమాదానికి కారణ మైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. శిక్ష లేకపోతే ఇలాంటి నిర్లక్ష్య పూరిత ధోరణులు కొనసాగుతూనే ఉంటాయి. ఈఒక్క భవనమే కాదు, నగరాలు, పట్టణాల్లో అనేక అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అధి. కారులు కండ్లు మూసు కుని ఉండడం లేదా అవినీతికి పాల్పడుతుండడంతో ఇలాంటి వాటిని అరికట్టలేక పోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇండ్లు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించే టప్పుడు కచ్చితమైన భవన నిర్మాణ నిబంధనలు పాటించాలి. ప్రతి భవనంలో తప్పని సరిగా అగ్నిమాపక వ్యవస్థ ఉండాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా ఏర్పాటు చేయాలి. ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభ వించినప్పుడు ఎలా స్పందించాలో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా, ప్రమాదాలు జరిగే అవ కాశం ఉన్న పాత భవనాలు, ఇరుకైన ప్రాంతాల్లోని నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఉంచాలి. వాటిని క్రమం తప్ప కుండా తనిఖీ చేయాలి. నిబంధనలు ఉ ల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జరిమానాలు విధించాలి, అవసరమైతే కూల్చి వేయ డానికి కూడా వెనుకాడకూడదు. గుల్జార్ హౌజ్ విషాదం మన కండ్లను తెరిపించాలి. చట్టాలను గౌరవించడం, బాధ్యతాయుతంగా ప్రవర్తించడం మనందరి కర్తవ్యం. ప్రభు త్వం తన బాధ్యతను విస్మరించకుండా, కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా నివారించగలం. బూడిదైన కలలు, వెలుగులేని జీవితాలు మనకు ఒక హెచ్చరికగా నిలవాలి.

# దళిత జనబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు.మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రధానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో ఆర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

# ఉగ్రవాదానికి మంగళం పలకాలి

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఏవో అలజడులు చెలరేగుతూనే ఉన్నాయి. మానవ రుధిరం ఏరులై ప్రవహిస్తూనే ఉంది. మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో మారణకాండ విశృంఖల విహారం చేస్తూనే ఉంది. ఒక వైపు ఉక్రెయిన్–రష్యా యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ దాడులు గాజాను రక్తం సిక్తం చేసాయి. పాక్ ప్రేరణతో భారత్‌లో సీమాంతర ఉగ్రవాదం ప్రబలింది. ఇటీవల పహల్గాంలో అమాయకులను ఉగ్రవాదులు అత్యంత దారుణంగా కాల్చిచంపడంతో భారత్– పాక్‌ల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మనుషుల ప్రాణం తీసే మానసిక ఉన్మాదం పతాక స్థాయికి చేరింది. ఇతర దేశాలను నరమేథంతో దారికి తెచ్చుకోవాలనే పరాకాష్ఠకు చేరిన పైశాచిక అకృత్యాన్ని 'ఉగ్రవాదం' గా పేర్కొనవచ్చు. ఉగ్రవాదం ఆధునిక కాలంలో కొనసాగుతున్న అత్యంత క్రూరమైన ఆటవిక చర్య. ఉ గ్రవాదం భారతదేశానికి ఒక విషమ సమస్యగా మారింది. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా భారతదేశం అనేక రూపాల్లో కొనసాగుతున్న ఉ గ్రవాదం వలన నష్టపోతూనే ఉంది. దేశవిభజన సమయంలోనే అనేక విధాలుగా నష్టపోయాం. ఇప్పుడు కూడా ఉగ్రవాదం రూపంలో పరాయి మూకలు దేశాన్ని కబళించాలని చూస్తున్నాయి. ఇతరుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను గుర్తించి గౌరవించిన దేశానికి నేటికీ కష్టాలు తప్పలేదు. బంగ్లా విమోచనకోసం పోరాడినా, లంకేయుల దేశసమగ్రత కోసం శ్రీలంకకు శాంతి సైన్యాన్ని పంపించి కాపాడినా భారత దేశానికి శత్రుబాధలు తప్పలేదు, చేదు ఫలితాలను చవిచూస్తున్నాం. పొరుగు దేశాల్లోని ఉగ్రవాదుల పంజాకు భారతదేశం మూల్యం చెల్లించుకోవడం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అదొక అనాగరిక, అమానుష ప్రక్రియగానే భావించాలి. అమాయ ప్రజల రుధిరంతో తడిసిన కర్కశమూకల వికృత ఆగడాలకు అడ్డాగా మారిన ఉగ్రవాద సంస్థలకు ఊతమిచ్చే ఏ దేశమైనా తమ పాపకృత్యాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. రాయబారాలతో, ఒప్పందాలతో రాజీపడని మనస్తత్వాలకు దండోపాయమే శరణ్యమన్న సూత్రం ఇటీవల భారత్ జరిపిన ఆపరేషన్ సందూర్ నిరూపించింది. ఉగ్రవాద శిబిరాల ధ్వంసం ఉరిమురిమి చూసే ఉగ్రదేశమైన పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. భారత శాంతి వచనాలను పొరుగు దేశం అసమర్థతగా భావించడం తెంపరితనం. అవసరార్థ స్నేహాలను చూసుకుని పాక్ రెచ్చిపోతే భారత్ నుంచి ప్రతిఘటన అంతకు వెయ్యి రెట్లుంటుందనే వాస్తవాన్ని దాయాది దేశం గమనించాలి. నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం తాగే ఉగ్రవాద మూకలు ఆటవిక మానవులకంటే వికృతంగా, క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ. ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని అసహ్యించుకుంటున్నా 'నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు' అనే రీతిలో పాక్ బరితెగించింది. పాక్ ప్రభుత్వం, మిలిటరీ ఉగ్రవాదులకు అండగా నిలబడడం దౌర్భాగ్యం. ఉగ్రవాదుల పీడ వదిలించుకోలేని పాక్ ఆర్థికంగా పతనావస్థకు చేరింది. పాక్‌లో అంతర్గత సంక్షోభం విభజన దశకు చేరుకుంది. తన ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ భారత్‌ను నాశనం చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య. వ్యక్తులను, వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక మూలాలను ధ్వంసం చేయడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను అలవోకగా బలితీసుకుంటూ, నిరంతరం అశాంతిని ప్రజ్వలింపచేస్తూ ఆయా దేశాలను ఆక్రమించుకోవడమో, తమ కనుసన్నల్లో మసలుకునేటట్టు చేయడమో కొన్ని దేశాలకు నిత్యకృత్యంలా మారింది. మానవత్వం నశించిన కరడుగట్టిన పైశాచిక వాదులను సమూహాలుగా ఏర్పాటు చేసి, ఇతర దేశాల్లో మారణహోమం సృష్టించడమే ధ్యేయంగా ఏర్పాటయిన విధ్వంసకారక సంస్థలే ఉగ్రవాద సంస్థలు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో అశాంతిని సృష్టించే సామ్రాజ్యవాద శక్తులు ఒకవైపు, అకారణ కలహాలతో నిరంతరం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటూ, ఏదో సాధించాలన్న తపనతో మానవత్వాన్ని మంటగలిపి, ఆ మంటల్లో చలికాచుకునే పైశాచికత్వం మరోవైపు ప్రపంచంలో ప్రబలిపోతుండడం విచారకరం. మానవత్వపు ఛాయలు విచ్ఛిన్నకారుల మనస్సుల్లో మచ్చుకైనా కానరావు. కరడుగట్టిన రాక్షసత్వమే నైజంగా బతికే ఉగ్రవాదులను విప్లవకారులుగా, సంస్కర్తలుగా కీర్తించే దేశాలను, ఉగ్రమూకలకు వత్తాసు పలుకుతూ, వారు సాగించే ఘోర హింసాకాండకు ఆర్థికంగా, నైతికంగా సహకరించే దేశాల అనైతిక పోకడలను వర్ణింపతరం కాదు. మతమౌఢ్యవాదంతోనో, సామ్రాజ్యవాదంతోనో, స్వేచ్ఛ పేరుతోనో అమాయకుల కుత్తుకలను ఖండించే దుశ్చర్యలకు పాల్పడే కర్కశవాదం నుండి పుట్టిన ఉగ్రవాదాన్ని కూకటివ్రేళ్ళతో పెకలించాయి. చాలామంది ఉగ్రవాదులకు తాము సాగిస్తున్న మారణ కాండకు సంబంధించి సహేతుకమైన కారణం కనిపించదు. ఉగ్రవాదం కూడా కొంత మందికి ఉపాధినిచ్చే ముడిసరుకుగా మారడం అత్యంతహేయం, అమానవీయం. అశాంతిని సృష్టించడం వలన సాధించేదేమీ ఉండదన్న నగ్నసత్యం ఇప్పుటి వరకూ జరిగిన మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు నిరూపించాయి. అమాయకుల ప్రాణాలు బలికావడం తప్ప ఉగ్రవాదుల దుశ్చర్యల వలన ఒనగూడే ప్రయోజనం శూన్యమని ప్రపంచంలో అనేక విధ్వంసాలు సృష్టించి తెరమరుగైన ఉగ్రవాద సంస్థల దృష్టాంతాలను గమనించాలి. భారత దేశం శాంతి కాముక దేశం. ఈ శాంతి వచనాల వల్ల ఇప్పటికే దేశం ఎంతో కోల్పోయింది. భవిష్యత్తులో మన దేశం ఇలాంటి శాంతి వచనాలు వల్లించడానికి సంసిద్ధంగా లేదు. వ్యూహానికి ప్రతివ్యూహం.. దెబ్బకుఎదురుదెబ్బ అన్నట్టుగా ముందుకు సాగితేనే శత్రుదేశాలు దారిలోకి వస్తాయి. చాలా కాలం నుండి మన దేశం అగ్రరాజ్యాల ఒత్తిడి వలనో, ఐక్యరాజ్య సమితి హితవచనాలు పాటించడం వలనో పొరుగు దేశాలు మన దేశాన్ని అనేక ఇబ్బందులకు గురిచేసాయి. ఎంతో మంది భారతీయ ముద్దుబిడ్డలు ఈ దేశ సమైక్యత కోసం బలి దానం గావించబడ్డారు. వారి రక్తతర్పణం వృథాగా పోలేదు. చనిపోయిన వీరుల త్యాగ ఫలం వలనే భారత దేశం సమైక్యంగా మనగలుగుతున్నది. భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ప్రాణత్యాగం చేసిన మే 21 వ తేదీని ప్రతీ ఏటా 'జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తూ ఉగ్రవాదంపై అలుపెరుగని పోరు సాగిస్తున్నది.

# పర్యావరణ పరిరక్షణతో జీవవైవిధ్యం

భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికం కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవసరానికి ప్రకృతి మీద ఆధార పడతాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవ వైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, మనిషి వాటిలో కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను వివరించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను మే 22న జరుపుకుంటారు. 2010ని అంతర్జాతీయ జీవవైవిధ్య సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. నాటినుండి ఏటా ఆ దినాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. నేడు భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వివిధ కారణాల వల్ల ఎన్నో జీవ జాతులు అంతరించిపోతున్నాయి. ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో గతంలో ఉండేవి. కారణాంతరాల వల్ల అనేక జీవాలు కనుమరుగు అవుతున్నాయి. నేడు జీవ సంపదలో 10 శాతానికి పైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు మృగ్యమైపోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను స్వార్థ ప్రయోజనాల కోసం రూపుమాపడం జరిగింది. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి మరీ అంతమొందించడం నిత్య కృత్యం అవుతున్నది. వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేస్తున్నది. దీంతో నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వస్తున్నది. అత్యధిక కీటక నాశనులను ఉత్పత్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లుతోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్టపోతున్నాం. అంతే కాదు ఎన్నో జీవజాతులు కాలక్రమంలో అంతరించిపోయాయి. భారతదేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) అధికంగా ఉన్నచోట జీవ వైవిధ్యం ఎక్కువగానూ, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువ మందే ఆదివాసులు నివసిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. వారిలో దాదాపు 53 తెగలున్నాయి. మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతాని కంటే ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యు మార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు. తొందర పడితే ప్రస్తుతం మనుగడ లోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సృష్టిలో అన్నిటిలో ఏకత్వం ఎంత ఉందో, భౌతికంగా, మానసికంగా భిన్నత్వం కూడా అంతే ఉంది. వైవిధ్యమే సృష్టి లక్షణం అంటారు స్వామి వివేకానంద. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని సృష్టి చక్రానికి లోబడే ఉంటాయి. చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపేస్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం, ఒక నిరంతర ఆవృత వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది, మిగతా ప్రాణుల మీద పరోక్షంగా ముప్పు ఉంటుంది. ఇలా జగత్తులో అనేక వృత్తాలు ఉంటాయి. వాటిలో మనిషి ఏ మాత్రం జోక్యం చేసుకున్నా అది వినాశనానికి దారి తీస్తుంది, ఏ ఒక్క జీవి అంతరించినా, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అనారోగ్యాలకు చికిత్స, వైద్యం చేయడానికి జీవవైవిధ్యం చాలా ముఖ్యం. అనేక మొక్కలు, జంతువులు, శిలీంధ్రాలను మందుల తయారీకి వాడడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఏటా వేలాది జాతుల జీవరాశులు అంతరించిపోతున్నాయి. వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు జీవరాసులను కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇందుకోసం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.

## భారతీయ పునరుజ్జీవన పితామహుడు

భారత సంఘ సంస్కరణల చరిత్ర లోనే రామ్మోహన్ రాయ్ పేరు, సతీ సహగమనాన్ని రూపుమాపడంతో ముడిపడి చిరస్థాయిగా నిలిచి పోయారు. రామ్మోహన్ రాయ్, హిందూ పూజారుల అధికారాన్ని ధిక్కరించి, ఆ కాలములో సాధార ణమైన బహు భార్యత్వం నేరమని జనులకు నచ్చ చెప్పారు. రాజా రామ్మోహన్ రాయ్ ఆధునిక భారత పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియా జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవన పితా మహుడు, ఆధునిక భారత నిర్మాత. రామ్మోహన్ రాయ్ (మే 22, 1772 – సెప్టెంబరు 27, 1833) భారత దేశంలో మొదటి సామాజిక, మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. ఆయన విశేష ప్రభావం రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగాల లోనే కాకుండా హిందూమతం పైన కూడా కనపడుతుంది. ఉపనిషత్తు ల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరిం చి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యం పై చైతన్యం కలిగిం చారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహ గమనాన్ని నిషేధిం చారు. వితంతు పునర్వివాహం, మహిళల కు ఆస్తి హక్కుల కోసం అతను పోరాడారు. అందరికీ విద్య ముఖ్యంగా స్త్రీ విద్య వల్ల దేశం పురోగతి మారుతుందని నమ్మారు. బాల్య వివాహ రద్దు చట్టం తెచ్చా రు. వితంతు పునర్వివాహాలు కోసం కృషి చేశారు, స్త్రీ పురుషులకు సమాన హక్కులు కోసం గట్టిగా పోరాడారు. ముఖ్యంగా ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి కృషిచేశారు. రాజా రామ్మోహన్ రాయ్ బెంగాల్ లోని రాయ్ రాధా నగర్ లో 1772 మే 2 న జన్మించారు. ఆయన తండ్రి రమాకాంత్ వైష్ణవుడు, కాగా తల్లి తరిణి శాక్త మతానికి చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసిం చారు. యుక్తవయస్సులో కుటుంబ ఆచారాలతో సంతృప్తి పొందక, యాత్రలు సాగించడం మొదలు పెట్టారు. రామ్మోహన్ రాయ్ 1803 నుంచి 1814 వరకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీలో, ఇంగ్లీష్ కోర్టులో బ్రాహ్మణ పండితులుగా పనిచేశారు. అదే సమయంలో గ్రీకు, లాటిన్ భాషలను నేర్చుకోవడం ప్రారంభించారు. 1803 నుంచి 1815 వరకు రాయ్ ముషీరాబాద్ లోని అప్పిలేట్ కోర్టు లో రిజిస్టర్ థామస్ వుడ్రాఫ్ కు మున్షి గా పని చేశారు. ఈ పదవికి రాజీనామా చేసిన తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ లో కలెక్టర్ జాన్ డిగీబ్ కోసం పని చేశారు. 1828 లో ఇంగ్లాండుకు వెళ్ళక ముందు ద్వారకా నాథ టాగూర్తో కలసి బ్రహ్మసమాజ్ ను స్థాపించా రు. బ్రహ్మసమాజ్ ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక, మత సంస్కరణ ఉద్యమంగా మారి బెంగాల్ లో సాంఘిక, వివేచనాత్మక సంస్కర ణలకు దారి తీసింది. అలా రామ్మోహన్ రాయ్, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఒక ముఖ్యుడిగా గుర్తించ బడ్డారు. తాము సంకల్పించిన సామాజిక, న్యాయ, మతపరమైన ఉద్యమా లలో రాయ్ మానవత్వాన్నే ప్రధానంగా తీసుకొన్నారు. ప్రజలకు తన ఉద్దేశం సమాజంలో ఉన్న మంచి సంప్రదాయాలను నిర్మూ లించడం కాదని, కేవలం వాటిపై సంవత్సరాల పాటు నిరాదరణ వలన పేరుకు పోయిన కుళ్ళును తుడిచి వెయ్యడం అని చూపించు టకు కష్టపడ్డారు. ఉపనిషత్తులను, సూత్రాలను చదివారు. విగ్రహారాధ నను ఖండించారు.

# ఐటీ రంగానికి పునాది వేసిన గొప్ప నేత రాజీవ్ గాంధీ...

రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 21 (ప్రుదయం ప్రతినిధి) భారతదేశం ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో దార్శనికతతో ఐటీ రంగంను భారతదేశానికి పరిచయం చేసిన గొప్ప మహోనియులు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు ఎంబేరి నాగభూషణం పసుల కృష్ణ ప్రసాద్ ఏఆర్ అక్బర్ చిట్యాల లక్ష్మీనారాయణ శ్రీరాముల అమరేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు...



కుత్బుల్లాపూర్, మే 21,(ప్రుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వారి చిత్రపటానికి పులమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అని, అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, ఎన్ఎంసీ మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు ప్రశంసనీయం



జయశంకర్ భూపాలపల్లి మే 21(ప్రుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు సరస్వతి పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలలో పుష్కర ఘాట్ వద్ద భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా నియమించబడిన సింగరేణి రేస్క్యూ సిబ్బంది 35 మంది అత్యుత్తమంగా సేవలందిస్తున్నారు. పుష్కరాల ప్రారంభం నాటి నుండి ఇప్పటివరకు అస్వస్థతకు గురైన ఎందరో భక్తులను సురక్షితంగా 108 వాహనం వద్దకు తరలిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ఎవరైనా భక్తులు గోదావరి ప్రవాహంలో చిక్కుకున్న వారిని సైతం రక్షించడానికి కావలసిన రెస్క్యూ సామాగ్రితో సిద్ధంగా ఉన్నారు. వారి సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సింగరేణి రెస్క్యూ సిబ్బంది టీం సభ్యుల సేవలను అధినందించరు.పుష్కరాల సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో, రెస్క్యూ సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నీటిలో చిక్కుకునే ప్రమాదాల నుంచి భక్తుల రక్షణతో పాటు ప్రాథమిక వైద్య సేవలు అందించడానికి కృషి చేసున్నారని కలెక్టర్ అభినందించారు.

# ముదిరాజుల అభినందన సభను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ మే 21 (ప్రుదయం ప్రతినిధి) ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో ముదిరాజ్ విద్యార్థులకు,ఉద్యోగులకు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27న నారాయణపేట జిల్లా కేంద్రంలోని అభినందన గార్డెన్ (హైదరాబాద్ రోడ్డు) లో జరిగే అభినందన సభ లో 240 మంది 10 వ తరగతి,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఇటీవల ఉద్యోగాలు సాధించిన 60 మంది ఉద్యోగులకు ముదిరాజ్ పెద్దలచే సన్మానం, సత్కారం చేయబడునని తెలిపారు. ముదిరాజ్ పరంగా విద్యా పరంగా చదువపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్య పై ప్రొఫేసర్ మురళీ మనోహర్ తో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ముదిరాజ్ ల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ లు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. విద్య ఉద్యోగ సాధికారత కోసం ముదిరాజ్ యువకులకు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అధిక సంఖ్యలో జిల్లా ముదిరాజ్ బంధువులు పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్, అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర నాయుడు ముదిరాజ్,గౌరవ అధ్యక్షులు జూలు వెంకటేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు పోలేముని గోవిందరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కావలి రాజ్ కుమార్ ముదిరాజ్, సలహాదారులు మరాఠీ నారాయణ ముదిరాజ్, ఆకుల బాలప్ప అడ్వకేట్ ముదిరాజ్, నారాయణపేట పట్టణ ముదిరాజ్ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య,ఫిషర్స్ అధ్యక్షులు కాంత్ కుమార్ ముదిరాజులు పాల్గొన్నారు.

# శ్రీ జగదాంబదేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

బోథ్, మే21(ప్రుదయం ప్రతినిధి): నేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలో గల శ్రీ జగదాంబ దేవి ఆలయాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, నాని, పాండు, ప్రతాప్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాల్లోనే నాణ్యమైన విద్య

ముథోల్, మే21(ప్రుదయం ప్రతినిధి): కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందాలని అధ్యాపకులు సంపత్, శ్రీనివాస్ అన్నారు. బుధవారం పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల సౌకర్యాలపై అవగాహన కల్పించారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ కళాశాల్లో పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ఆదిలాబాద్,మే21(ప్రుదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద బుధవారం నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ భారతదేశం ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

*– మండల కేంద్రం లో రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు*



కొత్తగూడ మే 21(ప్రుదయం ప్రతినిధి ): భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు.మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదేనని గుర్తు చేశారు.

ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించచమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలు గా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,

మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,మండల నాయకులు బీట్ల శ్రీనివాస్, సతీష్, సోలం వెంకన్న, కుమార్, గుమ్మడి సమ్మయ్య వజ్జ బాలరాజ్, సిద్ధమైన లక్ష్మీనారాయణ మల్లెల లక్ష్మణ్, తేజావత్ దేశ్య నాయక్, బిక్షపతి. మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు





జయశంకర్ భూపాలపల్లి మే 21(ప్రుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఉదయం తన కుటుంబసభ్యులతో కలిసి కాళేశ్వరంలోని త్రివేణి సంగమమైన గోదావరిలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వరం లోని ప్రసిద్ధ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. పుష్కరాలు భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మికంగా శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ నియమ నిష్టలతో, శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు చేయాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దేవాలయ అధికారులు కలెక్టర్ కుటుంబానికి పూర్ణ సేవలు అందించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని తదనుగుణంగా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భక్తులు వాహనాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించనున్నట్లు తెలిపారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

నిర్మల్, మే21(ప్రుదయం ప్రతినిధి): మందమర్రి మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలంటూ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ కి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బుధవారం వినతి పత్రం ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధి శివారు సర్వే నెంబర్ 364 లో ఒక ఎకరం ముప్పైగుంటల ప్రభుత్వ భూమిని ఓ వ్యాపారి కొనుగోలు చేసి ఫాంహౌస్ నిర్మించుకున్నాడు. ఈ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని గతంలో ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



మెట్ పల్లి మే 21 (ప్రుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్త బైండ్ల శ్రీనాథ్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డ్ ఖబ్రాస్థాన్ స్థలాన్ని ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు



హుస్నాబాద్ మే21(ప్రుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రామవరం రోడ్ లోని ఆలంగిర్ మజీద్ లో జామా మజీద్ ఖాబ్రాస్థాన్ కమిటీ సభ్యులు ఖబ్రాస్థాన్ స్థలం అన్యాక్రాంతం గురించి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ ఖాబ్రాస్థాన్ కి సంబంధించిన వక్ఫ్ బోర్డు భూమి సర్వేనెంబర్ 261లో ఐదు ఎకరాల 36 గుంటల భూమిలో 17 కుటుంబాలు కొన్ని సంవత్సరాల క్రితం నివాస ఉండడానికి మాత్రమే ఇల్లు కట్టుకొని నివాసం ఉండడానికి మాత్రమే అప్పటి ముస్లిం పెద్దలు అనుమతి ఇచ్చారని కానీ ఎలాంటి అమ్మడం గానీ కొనడం గాని వీలులేదన్నారు. ఎవరైనా అమ్మితే వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని సభ్యులు తెలిపారు. కానీ ఇందులో కొందరు ఇండ్లు అమ్ముతున్నారని కమిటీ దృష్టికి వచ్చినందున అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఖాబ్రాస్థాన్ కి సంబంధించిన స్థలం అయినటువంటి వక్ఫ్ బోర్డు స్థలంలో ఎవరైనా కొనడం చేస్తే వక్ఫ్ బోర్డు కు అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇట్టి స్థలాలను స్వాధీన పరుచుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జామా మజీద్, అలంగిర్ మజీద్, ఖాబ్రస్థాన్ కమిటీ సభ్యులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ పాషా, ఎండి అయూబ్, మాజీ ఎంపిటిసి ఎండి హసన్, మహమ్మద్ అఫ్జల్ మహమ్మద్ ఖుద్రత్ , మహమ్మద్ ఫసియుద్దీన్, ఎండి షబ్బీర్, ఎండి ముంతాజ్ సయ్యద్ ఇంతియాజ్, మొహమ్మద్ తాజ్ పాషా, ఎండి దస్తగిరి, మదీనా అజీమ్ పాషా, జహంగీర్, సయ్యద్ నబి, సయ్యద్ బాషా, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ విశిష్ట సేవలకు గుర్తింపు పదోన్నతి...

## జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్



జగిత్యాల మే 21 (ప్రుదయం ప్రతినిధి) స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కార్యదర్శిగా పదోన్నతి పై కామారెడ్డి బదిలీపై వెళుతున్న తన్నీరు రాజశేఖర్ రైతులకు విశిష్ట సేవలు అందించారని జిల్లా మార్కెటింగ్ అధికారి డి ప్రకాష్ అన్నారు బుధవారం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్పెషల్ గ్రేడ్ మార్కెట్ సెక్రటరీగా పదోన్నతి పై వెళుతున్న తన్నీరు రాజశేఖర్ కు ఆత్మీయ పదోన్నతి బదిలీ వీడ్కోలు సన్మానాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా మార్కెట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ అధికారుల ఉద్యోగుల విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుందన్నారు అనంతరం సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి వారి అభిమానానికి రాజ శేఖర్ పాత్రుడయ్యాడని అలాగే టీఎన్జీఓల జగిత్యాల యూనిట్ అధ్యక్షులుగా పని చేస్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజ శేఖర్ కృషి చేశారని కొనియాడారు అనంతరం జిల్లా మార్కెట్ పెన్షనర్ల అధ్యక్షులు గౌరిశెట్టి విశ్వనాథం మాట్లాడుతూ రాజ శేఖర్ వృత్తి పట్ల నిబద్ధత కలిగిన అధికారి అని అభినందించారు ఈకార్యక్రమంలో ఇంచార్జీ అసిస్టెంట్ సెక్రెటరీ పి రమణ రైస్ మిల్లర్ల నేతలు గోలి రమేష్ కొండ లక్ష్మణ్ బట్టు ప్రవీణ్ వివిధ మార్కెట్ల సెక్రటరీలు ప్రశాంత్ వరలక్ష్మి సురేందర్ ఇంద్రసేన్ రెడ్డి సాయిలు చంద్రశేఖర్ మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొండి రాంరెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుతాం

## రైతాంగ వేదిక నాయకులు జానకి రామ్ రెడ్డి



నకిరేకల్ మే 21(ప్రుదయం ప్రతినిధి ):సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకుడు కొండి రాంరెడ్డి 29వ వర్ధంతిని నకిరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ వేదిక నాయకులు జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ కొండి రాంరెడ్డి పీడిత ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాడని ఆయన తెలిపారు. నకిరేకల్ ప్రాంతంలో రైతు కూలీలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ మార్కెట్లో దళారి వ్యవస్థ నిర్మూలన కోసం ఉద్యమించాడని ఆయన తెలిపారు. కరుడుగట్టిన ఎంఎల్ పార్టీ కార్యకర్తగా నకిరేకల్ ప్రాంతంలో పనిచేశాడని ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండి రాంరెడ్డి స్మారక కమిటీ అధ్యక్షులు రాజలింగం, బయ్యరాజు ముసుగు శ్రీనివాస్ రెడ్డి యోగానందం యానాల లింగారెడ్డి కాజా జాన్ రెడ్డి శిష్పాల్ రెడ్డి యాదగిరి అనంతరెడ్డి సయ్యద్ లతీఫ్ కాశీరాం బిక్షం రెడ్డి సునీతక్క ముజీబ్ నాయక్ సాదుల నరసయ్య గిరి బాలయ్య చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జూనియర్ కళాశాల ప్రారంభం...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
## ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్





జగిత్యాల మే 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో 2025 -26 సంవత్సరం నుండి నూతనంగా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం నకు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో 2025-26 సంవత్సరమునకు నూతన జూనియర్ కళాశాల ప్రారంభించడం జరిగింది ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విశిష్టంగా మారుమూల ప్రాంతంలో మేడిపల్లి భీమారం మండలంలోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలుగా ఉండేందుకు ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని మండల కేంద్రంలో కళాశాలలో వచ్చిన గ్రూపుల్లో అడ్మిషన్ తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు కళాశాలకు అవసరమైన కార్పస్ ఫండ్ ఎమ్మెల్యే ఒక లక్ష రూపాయలు అందిస్తానన్నారు ఒక ఎకరం భూమి కళాశాల నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కేటాయించారని త్వరలోనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కళాశాల భవనం నిర్మాణం అయ్యేంత వరకు స్థానిక జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేస్తామన్నారు అసంపూర్తి హై స్కూల్ నూతన భవనం వచ్చే మూడు నెలల్లో పూర్తి చేసేలా చూస్తామన్నారు స్థానిక కళాశాలలో తమ పిల్లలను చేర్పించి కళాశాల విజయవంతంగా నడిచేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ కళాశాలలో ఎంపీసీ బైపిసి సీఈసీ హెచ్ఈసి కోర్సులకు ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం లలో అప్లికేషన్లు చేసుకోగలరని సూచించారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కళాశాల నిర్వాహకు ప్రస్తుతం ప్రిన్సిపాల్ తో ఐదుగురు అధ్యాపకులు నియమించబడ్డారు మిగతా వారిని ఈ నెల ఆఖరి వరకు ఏర్పాటు చేస్తామని జిల్లా ఇంటర్ విద్యాధికారి బి నారాయణ తెలిపారు నూతన కళాశాల భవనముకు 4 లక్షల 70 వేల రూపాయలు కార్పస్ ఫండ్ సమకూర్చారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి మేడిపల్లి మండల తహసిల్దార్ వసంత ఎంపీడీవో ఎంపీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి



హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. బుధవారం ఆత్మకూరు మండలం కేంద్రం లోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని ఆమె అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఓ మేన శ్రీను మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకుగాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడకుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య**



హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతికి రథసారధి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా మే21(వుదయం ప్రతినిధి): పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయులు రథసారధి వంటి వారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని, సమాజానికి దిక్సూచిగా వ్యవహరించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించబడతాయని, వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల, టి. ఎస్. ఆర్. ఎస్. ప్రిన్సిపాళ్ళు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, యు. ఆర్. ఎస్. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



నాగర్ కర్నూల్ మే 21(వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాట్కో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసినట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు. వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బల వర్ధకమైన పౌష్టిక, సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలని పోషక విలువలు బలవర్ధకమైన ఆహారం వారికి అత్యంత అవసరం అని అన్నారు. ఒక వైపు మందులు, ఒకవైపు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండుటకు శరీరం సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ డాక్టర్ మదన్ కుమార్ రమణారెడ్డి, టిబి సూపర్ వైజర్ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది రమేష్ కుమార్ గంగ, మంగ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో కోఆర్డినేటర్లుగా జితేందర్, సరిత నియామకం!





హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : భారతీయ అంతరిక్ష నౌకా నిర్వహణ కేంద్రం (ఇస్రో) వరంగల్ ప్రాంతీయ కోఆర్డినేటర్లుగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజిక్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ లాదల జితేందర్, డాక్టర్ ఆలేటి సరిత లను నియమిస్తూ ఇస్రో చైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి ఇరువురిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్రో ఔన్నత్యాన్ని పెంపొందించడం కోసం ముఖ్యంగా విద్యార్థులు పరిశోధనల పట్ల అవగాహన పెంపొందించే దిశగా పనిచేస్తారని ప్రస్తుతం ఇస్రో చేపట్టే ప్రతిష్టాత్మకమైన పరిశోధనల పై విద్యార్థులకు అవగాహన పెంపొందించుటకు వీరు ఇరువురు పనిచేస్తారని ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. డాక్టర్ జితేందర్ , డాక్టర్ సరితలను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

# విధులలో నిర్లక్ష్యం వహించిన డిఆర్ఓ సస్పెండ్



జన్నారం, మే 21(వుదయం విలేకరి) జన్నారం డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతిని సిసిఎఫ్ ప్రభాకర్ రావు సస్పెండ్ చేసినట్లు జన్నారం ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలోని గడ్డం గూడెలో కొన్ని రోజుల క్రితం గిరిజనులు అటవీ భూమిని ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్నారు. కాగా అటవీ అధికారులు గిరిజనులు వేసుకున్న గుడిసెలను తొలగించారు. కానీ మళ్లీ అదే భూమిలో వారు గుడిసెలను వేసుకోవడంతో అటవీ భూమిని కాపాడటంలో విధులను నిర్లక్ష్యం వహించిన డిఆర్ఓ తిరుపతిని సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ మాట్లాడుతూ విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




నాగర్ కర్నూల్ మే 21(వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాట్కో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసినట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు. వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బల వర్ధకమైన పౌష్టిక, సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలని పోషక విలువలు బలవర్ధకమైన ఆహారం వారికి అత్యంత అవసరం అని అన్నారు. ఒక వైపు మందులు, ఒకవైపు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండుటకు శరీరం సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ డాక్టర్ మదన్ కుమార్ రమణారెడ్డి, టిబి సూపర్ వైజర్ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది రమేష్ కుమార్ గంగ, మంగ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


# 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

సిరిసిల్ల, మే21(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ లబ్దిదారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ ఎల్లారెడ్డి పేట మండలంలో రెండో విడత క్రింద 643 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి బుధవారం ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా మే21(వుదయం ప్రతినిధి): జిల్లాలో ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచార శాఖల అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రశ్నపత్రాల భద్రత కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తహసిల్దార్ తో పాటు భద్రత సిబ్బందితో ప్రశ్నాపత్రాలను తరలించడం జరుగుతుందని, పరీక్ష ముగిసిన తర్వాత పూర్తి భద్రత మధ్య జవాబు పత్రాలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎన్. యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎన్.ఈ. రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైండింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



జన్నారం, మే 21(వుదయం విలేకరి) జన్నారం మండలం వైండింగ్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం రోజున నూతన కమిటీ ఎన్నిక కోసం వైండింగ్ యూనియన్ సభ్యులు సమావేశం ఏర్పరచుకున్నారు. ఈ సమావేశంలో మండల వైండింగ్ యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులుగా చారి, అధ్యక్షులుగా దండవేణి శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఎండీ. ఇంతియాజ్, బోర్లకుంట. గంగన్న, ప్రధాన కార్యదర్శిగా కట్ల నాగరాజ్, కార్యదర్శిగా గూడెపు. పవన్, సలహాదరులుగా మంతెన. నరేష్, ముమ్మడి హరికృష్ణ, కటుకం. మల్లేష్, గొల్లపల్లి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండలంలోని రైతులందరికీ గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్న గౌరవ అధ్యక్షులు చారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైండింగ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# విధులలో అలసత్వం ప్రదర్శించిన ఏఈ సస్పెండ్

అలంపూర్ మే 21 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణంలో కలుషిత మిషన్ భగీరథ నీరు త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్యాల పాలు అయ్యారని గతంలో పత్రికలో కథనాలు ప్రచురితమయ్యాయి.

ప్రజలు చర్మరోగాలతో, అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు.

అందుకు స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టి విధులలో అలసత్వం ప్రదర్శించిన ఏఈ రాజశేఖర్ ను విధులనుండి సస్పెండ్ చేశారు.

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



జయశంకర్ భూపాలపల్లి మే 21(వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామం లో దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, డిమాండ్ చేస్తూ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు మే నెల 12వ తేదీన బుద్ధ పూర్ణిమ రోజు నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని స్థాపించి బుద్ధ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న బుద్ధిష్టులైన దళితుల పైన ముధోల్ గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసి దౌర్జన్యం చేసి గాయపరిచిన వారి పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బుద్ధుని అభిమానులు, బుద్ధిస్టులు అయిన దళితులకు ప్రభుత్వము అన్ని విధాల అండదండగా ఉండాలని, వారి కోరిక మేరకు ప్రభుత్వ భూమిలో బుద్ధుని విగ్రహం స్థాపించుటకు వారికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముధోల్ గ్రామంలో గ్రామ ప్రజలను రెచ్చగొట్టి, ప్రజల మధ్యన కులమత విభేదాలు సృష్టిస్తున్న అరాచక శక్తుల పైన వెంటనే పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి దళితులపై దాడి చేసిన వారి పైన వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం..

మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



రాయపర్తి మే 21(వుదయం ప్రతినిధి):భారత దేశ ఐటీ రంగానికి ఆధ్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ???? వవర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి కలిసి పూలమాలలు వేసి,ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాందవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తేలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య ,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, గారే బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, పాలవంచ కోటేశ్వర్ , ఐ రెడ్డి ఎల్లారెడ్డి, పిరాని ప్రవీణ్ , కందుకూరి రవి, రఫీ, కుంట రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వర్ధంతి రోజున తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

**ఇండియన్ యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**
**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు ఇవి శ్రీనివాస్**



హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : తలసేమియా బాధిత చిన్నారుల కోసం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున ఇండియన్ యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ హనుమకొండ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కె ఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలను అభినందిస్తూ వారిని సర్టిఫికెట్లతో గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవే. ఆయన సేవా దృక్పథాన్ని అనుసరిస్తూ యూత్ కాంగ్రెస్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమైన చర్య" అని ప్రశంసించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ, "తమ రక్తాన్ని ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు అందించిన రక్తదాతలు నిజమైన మానవతావాదులు" అని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "తలసేమియా బాధిత చిన్నారుల కోసం నిర్వహించిన ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు'' అని పేర్కొన్నారు. అనంతరం తలసేమియా చిన్నారులను పరామర్శించారు ఈ శిబిరంలో గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అశ్విని రాథోడ్, వరంగల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం.డి. నేహాల్, వర్ధన్నపేట యూత్ ప్రెసిడెంట్ పవన్, చైతన్య రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉపాధ్యాయులు చేయాలి.

**-పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించే విధంగా విద్యాబోధన చేయాలి.**
**-ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల పరిశీలన.**
**-రాష్ట్ర పరిశీలకులు బొమ్మెర కుమారస్వామి.**
**-మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి.**



ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిధి) విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించే అవకాశం ఉన్నట్లు రాష్ట్ర పరిశీలకులు బొమ్మెర కుమారస్వామి తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు ఆదర్శ పాఠశాలల్లోని మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవితో కలిసి రాష్ట్ర పరిశీలకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు శిక్షణా శిబిరంకు హాజరైన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మెలుకువలు తరగతి గదిలోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించి విద్యార్థులు అత్యుత్తమ మార్పులు ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని శిక్షణ శిబిరం కు హాజరైన ఉపాధ్యాయులకు రాష్ట్ర పరిశీలనకు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు గతం నుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులు శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మేలుకువలను ఆయా పాఠశాలలోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి ప్రత్యేక గుర్తింపు తీసుకరవాలని ఉపాధ్యాయ బంధాన్ని కోరుతూ శిక్షణ శిబిరానికి 59 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఆర్పీలు వాగ్య, కిరణ్, భిక్షపతి, శ్రీనివాస్, చంద్రమౌళి, సారయ్య, కరుణాకర్,భద్రు, ఎంఆర్సి సిబ్బంది శశిధర్, రాజేందర్,రమేష్, భాస్కర్, శ్రీను , మహేందర్ , రజని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవికి అంజన్ గౌడ్ రాజీనామా

కోదాడ టౌన్ మే 21(వుదయం) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ తన పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యకు అందించినట్లుగా అంజన గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. గత కొంతకాలంగా జిల్లా అధ్యక్షుడిగా అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశాడు. ఎక్కడ జర్నలిస్టుకు ఆపద కలిగిన తక్షణమే స్పందించి సమస్య పరిష్కారం అయ్యేవరకు బాసటగా నిలబడ్డారు. జర్నలిస్టులకు బెదిరింపులు వచ్చిన సమయంలో సైతం వారికి అండగా నిలబడ్డారు. జర్నలిస్టులను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఏకతాటిపై తీసుకురావడంలో ఆయన పాత్ర అత్యంత కీలకం. అంజన గౌడ్ రాజీనామా జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ఘన నివాళి.



వరంగల్ ఈస్ట్ మే 21 (వుదయం ప్రతినిధి) కొండా దంపతుల ఆదేశాల మేరకు నవీన్ రాజ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా 38 వ, డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పిడుగుపాటుకు 39 గొర్రెల మృతి



కోదాడ,మే 21(వుదయం)కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో పిడుగు పాటుకు 39 గొర్రెలు మృతి చెందాయి. బడుగుల లక్ష్మణ్ అనే వ్యక్తి గొర్రెలు మేపడానికి ఊరి శివారుకి వెళ్లగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. అదే సమయంలో పిడుగు పడటంతో 39 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు తెలిపాడు. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ. 6 లక్షలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

## బెల్లంపల్లిలో పాత్రికేయులకు సత్కారం



బెల్లంపల్లి, మే21 (వుదయం ప్రతినిధి) ఆపరేషన్ సింధూర్ ఘనవిజయం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని మోడీ క్యాంటీన్ నిర్వాహకురాలు నల్లుల సంగీత (న్యాయవాది) ఆధ్వర్యంలో పాత్రికేయులను శాలువాతో సత్కరించారు. న్యాయవాది సంగీత మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను ఎండకడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమించే పాత్రికేయులను సత్కరించడం గొప్ప అవకాశముగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గోమాస కమల, ఉప్పులేటి స్రవంతి, ముడిమాడుగుల శ్రీనివాస్, ఉపేందర్, రాజేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన శిక్షణ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి మే 21(వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయులు బోధన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ మండల విద్యాశాఖ అధికారి బాల్నే ప్రకాష్ బాబు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన పై పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉదయం 9:30 నుండి 5:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు వృత్తి,బోధనపరమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకొని పిల్లల విధ్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన డి.అర్.పి, టి.స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరు పాల్గొని నైపుణ్యాలు నేర్చుకొని,పిల్లల అభ్యసన ఫలితాల్లో భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల,రిసోర్స్,పర్సన్స్,నవీన,స్పందన,మనోజ్,సాంబయ్య,అర్జున్,సదయ్య,కుమార స్వామి,రాంబాబు,తోపాటు సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి,కల్యాణి,శంకర్,శ్రీను,రాజు కుమార్,సునీత,కోటేష్, శ్యామ్,స్రవంతి,రమేష్ ,రాము తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం!

-ప్రొఫెసర్ బి చంద్రమౌళి



హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో దోస్త్ వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ను కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెన్ట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి కళాశాలలో ప్రారంభించారు. ఈ దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ 2025–26 విద్యాసంవత్సరంలో ముఖ్య%శీ%గా అమ్మాయిలకు డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి, డిగ్రీ అడ్మిషన్ లలో ఎదురయ్యే టెక్నికల్ మరియు ఇతర సమస్యలను తొలగించడానికి ప్రధానంగా ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా దోస్త్ రిజిస్ట్రేషన్ చేయడం, విద్యార్థినులు తమ ఇంటర్ హాల్ టికెట్ వివరాలు తెలుసుకోవడం,ఇంటర్ బోర్డు కాకుండా ఇతర విద్యా సంస్థలలో చదివిన విద్యార్థినుల అప్లికేషన్ లు స్వీకరించడము,రెడ్ చానెల్ స్టూడెంట్ వెరిఫికేషన్ చేయడం,ఆధార్ లోని తప్పులు,క్యాస్ట్ మిస్ మాచ్ మొదలగునవి కళాశాలలోని హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పరిష్కరించ బడుతాయి. కళాశాలలోని హెల్ప్ లైన్ సెంటర్ విద్యార్థినులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా వడ్డేపల్లి, హనుమకొండ,కాజీపేట,వరంగల్ ఇతర పరిసర ప్రాంతాల విద్యార్థినులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల దోస్త్ కో ఆర్డినేటర్ డా. డి.సురేష్ బాబు,, వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, అధ్యాపకులు డా. కె.శ్రీనివాస్, డా.జి.రాజిరెడ్డి,బి.స్వర్ణలత, టి. అరుణ మరియు ఎం.డి.రఫీ బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పింగిళి కళాశాల పీజీ ఫలితాల విడుదల!

-ప్రొఫెసర్ బి చంద్ర మౌళి




హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ కళాశాల అటానమస్ మొదటి మరియు మూడవ సెమిస్టర్ పీజీ ఫలితాలను ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి విడుదల చేశారు. ఏప్రిల్ 2025 లో జరిగిన పీజీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ లో సబ్జెక్టు వారిగా ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఫలితాలను చూసుకోవడానికి కళాశాల వెబ్సైట్ గాని, కళాశాలలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని కానీ, సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఫలితాల వివరాలు ఎంఏ ఇంగ్లీషు మొదటి సెమిస్టర్ లో 83.33%, మూడవ సెమిస్టర్ లో 100%, హిస్టరీ మొదటి సెమిస్టర్ లో 90 శాతం, మూడవ సెమిస్టర్ లో 100%, ఎంఏ తెలుగు మొదటి సెమిస్టర్లో 73 శాతం, మూడవ సెమిస్టర్ లో 83%, ఎంఎస్సీ బాటనీలో 100 శాతం, ఎంఎస్సీ మైక్రో బయాలజీ ప్రథమ సెమిస్టర్లో 78 శాతం, మూడవ సెమిస్టర్ లో 94%, ఎం ఎస్ సి జువాలజీ లో 89శాతం, మూడవ సెమిస్టర్ లో 91%, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో 57%, ఏం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మొదటి సెమిస్టర్ లో 100%, ఏం కామ్ లో ప్రథమ సెమిస్టర్ 88%, మూడవ సెమిస్టర్ 80% ఓవరాల్ గా ప్రథమ సెమిస్టర్ లో 85శాతం, మూడవ సెమిస్టర్లు 93 శాతం పాస్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో రాణించిన మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి



హనుమకొండ, మే 21(వుదయం జిల్లా ప్రతినిధి) : జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ నిర్వహించిన మొదటి ఆల్‌ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 – 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గోన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు..



వర్ధన్నపేట మే 21(వుదయం ప్రతినిధి):భారత దేశ ఐటీ రంగానికి ఆధ్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయు రాజీవ్ గాంధీ ???? వవర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో , ఇల్లంద గ్రామంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మాజీ సర్పంచ్ మారుపట్ల అరుణ సాయికుమార్, ఏ ఏం సి డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ మైదాన్ బుచ్చిమల్లు, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, ఆకులపల్లి యాకయ్య, సమ్మయ్య, నందిపాక భాస్కర్, ఈన్న పెల్లి శ్రీనివాస్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల వల్లే కృష్ణా నది జలాల పంపకాలలో తెలంగాణకు అన్యాయం...... మంత్రి ఉత్తమ్

**ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకం గా నామకరణం**



కోదాడ సూర్యాపేట మే 21 (వుదయం) కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజా ద ం ్ న ం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం లోని అంజలి సిమెంట్ ఆడిటోరియం లో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణ ఎడారిలా మారిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు 811 టి యం సి లు కేటాయించగా ఆంధ్రకు 512 టి యం సి లు , తెలంగాణకు 299 టి యం సి లు అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందం పై గత పాలకులు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని, ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, నేను నిపుణుల న్యాయ కోవిదుల సలహాలు తీసుకొని కృష్ణా జలాల పంపకం లో 70 శాతం తీసుకొచ్చేలా పోరాటం చేస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 394 కోట్లతో వేళ్ళచెరువు ,కోదాడ , హుజుర్నగర్,చింతలపాలెం,చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాల లో 14100 ఎకరాల భూమిని సాగులోకి తీసుకు వచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు , ఇరిగేషన్ సీ ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహశీల్దార్ సురేందర్ రెడ్డి, యం పి డి ఓ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణ శిబిరం...

-మండల విద్యాధికారి గంగుల నరేశం



కోరుట్ల మే 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో కోరుట్ల మండలం ఈ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పైన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ పిల్లలలో విషయ పరిజ్ఞానంతో పాటు పార్టీపిషియల్ ఇంటలిజెన్స్ (ఏ ఐ) ద్వారా బోధన మెరుగుపరిచి పిల్లల్లో బోధన సామర్థ్యాలు పెంచాలని కోరారు అనంతరం స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ మాట్లాడుతూ పిల్లల్లో బావవ్యక్తీకరణ విష పరిజ్ఞానం పై ఆసక్తికరమైన విధంగా బోధన ఉండాలని కోరారు ఉపాధ్యాయుడు ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్ సిరిపురం శ్రీనివాస్ అంకం దామోదర్ గంగుల రణధీర్ అన్నం మహేష్ మాసం చిరంజీవి కోసరి శేఖర్ సిఆర్పిలు గంగాధర్ దేవేందర్ సత్యనారాయణ మన్విత జ్యోతి కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



కోరుట్ల మే 20 (వుదయం ప్రతినిధి) డిజిటల్ ఇండియా కంప్యూటర్ విప్లవ పితామహులు ఆధునిక భారతదేశానికి మూలం భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించగా ఇట్టి వర్ధంతి వేడుకల్లో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంఢ్ర నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ ఎస్సీ సెల్ పంబాల శంకర్ యూత్ అధ్యక్షులు రాధాకృష్ణ లింగారావు చిన్నారెడ్డి తిరుపతి ఎండి మొయినుద్దీన్ నక్క శ్రావణ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్ :కోహెడ మే 20 (వుదయం ప్రతినిధి) కోహెడ మండల కేంద్రంలో జరిగిన గ్రామ,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య నేతల తో అభిప్రాయ సేకరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత అభివృద్ధితో పాటు , స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పార్టీ నేతలకు మంత్రి దిశా నిర్దేశం చేశారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ ,గిరిజనలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు కొనసాగిస్తుందని వీటిని గ్రామగ్రామాన ప్రజల్లో వివరించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే హుస్నాబాద్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని అన్నారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,డైరెక్టర్ ర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మే 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్త జికూరి రాజేందర్ వివాహం కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో జరగక ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం ఏబీవీపీ పూర్వ కార్యకర్త కోటగిరి కృష్ణమాచారి వివాహ వేడుకలు కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో జరగకగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం కురట్ల పట్టిన భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఒల్లోజి నగేష్ మేనకోడలు వివాహం కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్లో జరగబోగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు తోట రాజేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు గుండేటి సంజీవ్ రాహుల్ గౌడ్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు



మెట్ పల్లి మే 20 (వుదయం విలేఖరి) హైదరాబాదులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి ఐదు మండలాల అధ్యక్షులకు బ్లాక్ అధ్యక్షులకు దరఖాస్తుల స్వీకరణ



మే 21 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లా అబ్జర్వర్లు టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి ప్రమోద్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ లో గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన ఏఐసీసీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రుగొండ మండలాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టపర్చే దిశగా మండల అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది.పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలు, యువ నాయకులు, గతంలో పార్టీ కోసం నిబద్ధతతో సేవలందించిన అనుభవజ్ఞుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అర్హత, నిస్వార్థ సేవా దృక్పథం, సామాజిక ప్రతిష్టను ప్రధానంగా పరిగణనలోకి తీసుకొని నూతన నాయకత్వానికి అవకాశాలు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల స్థాయి బాధ్యతదారులు, ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు మరియు పార్టీకి అత్యంత సన్నిహితంగా పనిచేస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో హరి గోస పడుతున్న రైతులు.



ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిధి) మండలంలో కురిసిన అకాల వర్షంతో రైతులు విక్రయించడానికి పంట పొలాల వద్ద, కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన వరి ధాన్యం తడిసి ముద్దై రైతులు హరి గోస పడుతున్నారు. వర్షాలు పడక ముందే రైతుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బస్తా 42 కిలువల వేటు వేయగా సంబంధిత మిల్లర్లు మరో కిలో అదనంగా కటింగ్ అయితేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని తెలుపుతున్న క్రమంలో ప్రస్తుతం కురిసిన అకాల వర్షంతో తడిసి ముద్దైనా అరాకోర తడిసిన ధాన్యమును ఇక మిల్లర్ల నోటికి ఎంత వస్తే అంతే కటింగ్ చేసిన ఆశ్చర్యపోనక్కరలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రంగా మేల్కొని తక్షణమే తడిసిన అరకొర తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతోనే ఎలాంటి కటింగ్ తరుగు లేకుండా కొనుగోలు చేసి దిగుమతులు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర మే 21 (వుదయం ప్రతినిధి) బుధవారం జానకిపురం ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నటువంటి చింతకాని మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను.ఆశీర్వదించారు.అనంతరం ఇనగాలి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మధిర పట్టణ మాజీ కౌన్సిలర్ గద్దల రజినీకాంత్,ప్రకాష్ నాని కుమారుల పంచ కట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ,సంబంధిత మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఆయిల్ ఫామ్ పై తప్పుడు ప్రచారం మానుకోండి.

-సొసైటీ వైస్ చైర్మన్ కట్టం,ఎర్రప్ప,
-మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల, అచ్యుతరావు



మే 21 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఆయిల్ పాము పై తప్పుడు ప్రచారం మానుకోండి తెలంగాణ ఆయిల్ ఫామ్ మంచి మొక్కల్ని పంపిణీ చేస్తుంది అని సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల చత్రపతి తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థల చెప్పుడు మాటలు వినకండి.ప్రతిష్టాత్మక సంస్థగా ఆయిల్ ఫామ్ రంగంలో కీలక పాత్ర పోషిస్తుంది ఆయిల్ ఫామ్ రైతుల్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ సాగు ప్రక్రియలో మార్గ నిర్దేశం నాణ్యమైన మొలకల పంపిణీ సబ్సిడీతో తాజా పండ్ల గుత్తులకు మార్కెట్ లింకేజీని కల్పించడం రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని లక్ష్యంతో రైతులకు అత్యధిక ధరలు ప్రోత్సాహాలు సబ్సిడీలు అందిస్తుంది తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫామ్ నెలల్లో నూనె శాతం 19.42 శాతం సాధించింది దీని ప్రభావం వల్ల రైతులకు అత్యధిక ఆయిల్ ఫామ్ గెలకు ధర పలికింది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రంతో పలుమార్లు మాట్లాడి నందుకు ఆయిల్ ఫామ్ మద్దతు ధర ప్రస్తుతం 21 వేలకు చేరింది ఇది దేశంలోనే అగ్రస్థానం వచ్చింది ఇది రైతు జీవన ప్రమాణాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర పోషించింది అయితే ఈ విజయానికి వ్యతిరేకంగా కొన్ని ప్రైవేటు కంపెనీలు తక్కువ ఆయిల్ ఫామ్ గెలలు నూనె శాతం ఓ ఐ ఆర్ తో తక్కువ ధర చెల్లింపు కోసం తప్పుడు ప్రచారాన్ని వ్యాపింప చేస్తున్నారని ఇది సంస్థ ఖ్యాతిని దిగజార్చడమే కాకుండా నిబద్ధత కలిగిన చిన్న సన్న కారు రైతులను నిరుత్సాహ పరుస్తుందని పేర్కొన్నారు ప్రత్యేకంగా గిరిజన గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రత్యక్ష లాభాలు అందిస్తుందని దమ్మపేట రైతులు తెలియజేశారు మా తోటల్లో కూడా కొన్ని పోతు మొక్కలు సహజంగా ఉంటాయి కానీ గత 30 ఏళ్లుగా .థాయిలాండ్. ఇండోనేషియా .మలేషియా .వంటి దేశాల నుండి నమ్మకమైన సరఫరాదారుల నుంచి మొలకలు దిగుమతి చేస్తుంది దిగుమతి ఈ ప్రక్రియను భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖ లోని ఎగ్జిమ్ కమిటీ ప్లాంట్ క్వారంటైన్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెదవేగి లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పామ్ ఆయిల్ రీసెర్చ్ సెంటర్( ఐ ఐ ఓ పి ఆర్) కేంద్రంలో పర్యవేక్షిస్తున్నారు ఈ కేంద్రంలో ఆయిల్పామ్ విత్తనాలపై ప్రయోగాలు చెద్దా కమిటీ నివేదిక 2006 సిఫార్సుల ప్రకారం నిర్వహించారు ఆయిల్ ఫామ్ నర్సరీలు ప్రభుత్వ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం మేరకు నిర్వహిస్తూ అధికారుల పరిశీలన అనంతరం 12 నెలల తర్వాత విడుదల ఆర్డర్ ద్వారా రైతులకు ఆరోగ్యకరమైన మొలకలు పంపిణీ చేస్తుంది నాణ్యత ప్రమాణాలు లేని మొలకలను తొలగిస్తూ ఆరోగ్యకరమైన మొలకలే పంపిణీ చేస్తుంది రైతులకు 2018 19 లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7069 మంది రైతులు 34వేల 720 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను పండిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దాదాపు అన్ని మండలాల్లో పామాయిల్ సాగు పెరిగింది జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫామ్ ఆయిల్ పంటను కొన్ని దశాబ్దాల కిందనే స్వయంగా సాగు చేస్తూన్న విషయం తెలిసింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆయిల్ పంటకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ గా రాష్ట్రంలో ఏ జిల్లాకి వెళ్లిన రైతులను ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ప్రచారం చేస్తున్నారు దీనికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కంకణం కట్టుకున్నారు దమ్మపేట మండలంలో ఒకరిద్దరు రైతులు పది పదిహేను.పోతు మొక్కలు చూపించినప్పటికీ సహజంగా ఒక ఎకరానికి ఐదు పది మొక్కలు పోతు మొక్కలు ప్రతి చేలో ఉండటం సహజమని గిరిజన రైతులైనటు వంటి సొసైటీ వైస్ చైర్మన్ కట్ట%శీ% ఎర్రప్ప మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వైస్ కోయ్యల అచ్యుతరావు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు

## టిడబ్ల్యూజేఏ మహాసభను విజయవంతం చేయండి



కొత్తగూడ మే 21(వుదయం ప్రతినిధి ): టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ ను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్ లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మీడియా అకాడమీ ప్రకటించిన గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పథకాల్లో గిరిజన జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ నెల వరంగల్ లోని హరిత హెూటల్ లో నిర్వహించే ద్వితీయ మహాసభ కు గిరిజన జర్నలిస్ట్ లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గంగారాం ఎస్సై రవి కుమార్ కి మహాసభ ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ కార్యక్రమం లో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు నరసింహ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, జిల్లా నాయకులు తాటి సుదర్శన్, వాసం వెంకట్, గట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన యం ఈ ఓ సలీం షరీఫ్



కోదాడ టౌన్ మే 21(వుదయం)కోదాడ పట్టణం లోని జయ హై స్కూల్ విద్యార్థిని ఇఫ్రా తస్నీం ఇటీవల విడుదలైన టీ జె ఆర్ జె సి ఫలితాలలో రాష్ట్ర స్థాయి 4 వ ర్యాంక్ సాధించినట్లు జయ హై స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థిని కోదాడ యం ఈ ఓ సలీం షరీఫ్ అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ అభినందనలు తెలిపారు.

# విగ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



మధిర మే 21 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని విగ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం బెల్లం కొండ వంశీ కృష్ణ, స్వప్న(%ఖూూ%) గార్ల పెళ్లిరోజు సందర్భంగా స్వప్న తల్లి దండ్రులు విశ్వనాదుల శ్రీనివాసచారి, లక్ష్మి గార్ల ఆర్థిక సహ కారంతో అన్నదాన కార్యక్రమం మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాలోకల్లా అన్నదానం గొప్పదని పెళ్లిరోజు సందర్భంగా పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు ల సందర్భంగా ఆర్భాటాలకు పోకుండా పేదలకు అన్నదానం చేయాలన్నారు. అన్నదాత సోనాదుల శ్రీనివాసాచారి మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం ఇచ్చిన మదిర సేవా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, కుంచం కృష్ణారావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, దాచేపల్లి ముత్యాలు, నంబూరి మురలీకృష్ణ, చలువాది చిన్న కృష్ణమూర్తి, వేముల నవీన్ కుమార్, వట్టే సైదులు, సముద్రాల పాపారావు, ఎస్.కె మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బిజెపి నేతలు



నారాయణపేట టౌన్ మే21(వుదయం ప్రతినిధి) తిప్రాస్ పల్లి రాము అనారోగ్యం సహాయార్థమై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నారాయణపేట బిజెపి నాయకులు బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 18000 వేల రూపాయల చెక్కును వారి కుమారుడు తరుణ్ కు అందజేసి సహకరించిన కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. చెక్కును అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కృష్ణ, కమలాపూర్ శ్రీనివాస్, సూర్యకాంత్, నామాజీలు ఉన్నారు.

# దేశానికి సాంకేతికతను తీసుకొచ్చి విప్లవాత్మక మార్పులకు కారణం రాజీవ్ గాంధీ:మల్లు నందిని విక్రమార్క

మధిర మే 21(వుదయం ప్రతినిధి) మధిర పట్టణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందుకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మాజీ





మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీయే.

-ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ వర్ధంతి.
-చిత్రపటానికి పూలమాల వేసిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిధి) దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీయే అనీ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి ఇంటి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను, మండల ఉపాధ్యక్షుడు జగన్, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు భానుప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యడ్ల బిక్షంరెడ్డి, పిండి కుమార్, ఎస్కే లాల్ సాహెబ్, జాటోత్ నరసింహనాయక్, నాయకులు రంగు కుమార్, తలసిల సతీష్, జాటోత్ పూల్యానాయక్, కోరే రాములు, ఆర్.ఎం.పి పి.ఎం.పి రాజు, ఆరె సంపత్, నాంచారి కుమారస్వామి, చాంద్ పాషా, రాజ్ కుమార్, కృష్ణ, సురేష్,రమేష్, సుధాకర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అడసర్లపాడులో మా ఇంటి మణిదీపం

-కార్యక్రమం



సత్తుపల్లి / వేంసూరు మే 21 (వుదయం ప్రతినిధి ) మండల పరిధిలోని ఆడసర్లపాడు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. వల్లే బోయిన రేవతి శ్రీహరి దంపతులకు పాప పుట్టిన సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రశంసా పత్రాన్ని , స్వీట్ బాక్స్ అందజేసి శాలువాతో సన్మానించారు. ఆడపిల్ల పుట్టడం ఒక వరమని, ఆడపిల్ల పుట్టిన దగ్గర నుండి సరైన అవకాశమిస్తే ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ కుమారి వెంకటమ్మ నిర్మల ఆశ వర్కర్లు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆదర్శ కమ్యూనిస్టు,ప్రజా నాయకుడు మందడపు నాగేశ్వరరావు:సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు



మధిర మే 21(వుదయం ప్రతినిధి) ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు.బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ కార్యాలయంలో మందడపు నాగేశ్వరరావు నాలుగవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.తొలుత నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ జిల్లా నాయకులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,ఎంఎ రహీం పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం జల్లా బ్రహ్మం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఊట్ల కొండలరావు మాట్లాడుతూ మందడపు నాగేశ్వరరావు తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారనితెలిపారు.మధిర ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి నాగేశ్వరరావు అని కొనియాడారు.మల్లవరంఎంపీటీసీగా గెలిచి అక్కడ ప్రజలకు సేవలు అందించాలన్నారు.మందడపు నాగేశ్వరరావు ఆదర్శవంతమైన రాజకీయాలను కొనసాగించారని ఈ ప్రాంత కమ్యూనిస్టులు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు.నాగేశ్వరరావు పదవులకోసం కాకుండా సామాన్యుల కోసం పోరాడిన ప్రజానేత అని పేర్కొన్నారు .నాగేశ్వరరావు ఆశించిన మార్పులు సమాజంలో ఇంకా రాలేదని వాటికోసం పోరాడాల్సిన అవసరం కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరిరామాంజనేయులు,రైతు సంఘం మండల అధ్యక్షులు వంగా శేషగిరిరావు,అన్నవరపుసత్యనారాయణ, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లలున్న ఉన్న ఇల్లు సంతోషాలహరివిల్లు: మండల స్పెషల్ఆఫీసర్ శ్రీనివాసరావు



మధిర మే 21 (వుదయం ప్రతినిధి) ఆడ పిల్లలున్న ఉన్న ఇల్లు సంతోషాల హరివిల్లుకుటుంబంలో అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో గల మడుపల్లి లో బుధవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. మడుపల్లి కి చెందిన చింతల సైదులు కోకిలదంపతుల కుమార్తె చింతల హామాన్సిక జన్మనివ్వగా వారి తల్లిదండ్రులకు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వారి ఇంటికి వెళ్లి మిఠాయి స్వీట్ బాక్స్ పండ్లు చిన్నారికి నూతన దుస్తులు అందించి తల్లిదండ్రులను సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిరమండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లుతూ అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాదీ పండగ చేసుకోవాలని ఆడపిల్ల పుట్టటం అదృష్టమని ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ వార్డు ఆఫీసర్ కె సతీష్ ఐసిడిఎస్ సూర్వైజర్లు కె జ్యోతి కుమారి టి సుజాత కుమారి పి అన్నపూర్ణ. సత్యవతి అంగన్వాడి టీచర్లు బి రాధామాణిక్యం సిహెచ్ మేరి కుమారి సిహెచ్ శివ కుమారీ అంగన్వాడి, హెల్పర్ బి ,అరుణ ఏఎన్ఎం సిహెచ్ సునీల రాణి హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరావు ఆశా కార్యకర్త యమ్ నిర్మల.వైసునీత స్టాప్ నర్స్ బి వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేద్దాం.

-మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్..



పరకాల మే 21 (వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయడానికి చేయి చేయి కలుపుదాం కలిసికట్టుగా సమిష్టి కృషితో సభను సక్సెస్ చేద్దామని,మెపా పిలుస్తోంది ప్రతి గడప నుండి సభకు వెళ్దాం,ముదిరాజ్ ల బలం బలగాన్ని చూపిద్దామని మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్ తెలిపారు.వారు మాట్లాడుతూ మన హక్కులను సాధించడానికి,రాజకీయ పార్టీలకు ఓట్లప్పుడే మనం గుర్తుకు వస్తున్నాం,ఆ తర్వాత మనం వారికి గుర్తుకు రావట్లేదని,ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యం ఇవ్వట్లేదని ముదిరాజ్ లను బిసి ఏ లో చేర్చాలని,మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని 75%సబ్సిడీతో సంక్షేమ పథకాలు ఇవ్వాలని,రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలని తెలిపారు.

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు



యాదాద్రి భువనగిరి / మే 21 వుదయం పతినిధి :-మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వయోజన ఓటు హక్కు రక్షణ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ కారుపోతుల వెంకన్న మండల కాంగ్రెన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్,,తాండా సత్తయ్య, పల్లపు సమ్మయ్య,గుండు శ్రీను అన్నెపు నర్సింహా,గుండ రాములు, ఖలీల్ ,శేఖరా చారి, గడ్డం సోమనర్సయ్య,స్వామి రాయుడు,మున్నీరు,మెంట నాగేష్,అయాజ్,పురుగుల యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు

# జై హనుమాన్ అనే నినాదంతో దద్దరిల్లిన గ్రామాలు.

-హనుమాన్ భక్తులతో కిక్కిరిసిపోయిన దేవాలయాలు.
-నేడు హనుమాన్ జయంతి సందర్భంగా ఇరుముడి హనుమాన్ స్వాముల మాల విరమణ.
-హనుమాన్ స్వాములు 41 రోజు 21 రోజులు 11 రోజులు కఠోర దీక్ష.





ఖానాపురం మే 21 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా హనుమాన్ మాల ధరించిన స్వాములు మండల దీక్ష 41 రోజు, అర్థ మండల దీక్ష 21 రోజు, 11 రోజులు కటోర ఉపవాస దీక్షలు అనంతరం బుధవారం ఆయా ఆలయాలలోని అర్చక స్వాములు గురు స్వాములు హనుమాన్ స్వాములకు ఇరుముడి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు హనుమాన్ స్వాముల ఆశీర్వాదం తీసుకొని వారికి తోచిన పండు పలం కానుకలను మాల ధరించిన స్వామికి సమర్పించి స్వామి ఆశీర్వాదం తీసుకొని నిండు మనసుతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వాములను దీవించి స్వాములు ఆయా గ్రామాల ఆలయం నుండి ఇరుముడి కట్టుకొని నేడు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం కొండగట్టు, విజయవాడతోపాటు సంబంధిత దేవస్థానాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా దేవాలయాల వద్ద హనుమాన్ స్వాములు ఇరుముడి విరమణ చేస్తున్నట్లు మండల దీక్ష 41 రోజు, అర్థ మండల దీక్ష 21 రోజు, 11 రోజులు కఠోర దీక్షలు చేసిన స్వాములు తెలిపారు. జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదంతో గ్రామాలు దద్దరిల్లిపోయాయి. హనుమాన్ భక్తులతో ఆలయాలు కిటకిటలాడిపోయాయి, హనుమాన్ మాల ధరించిన స్వాముల ప్రయాణం సాఫీగా జరగాలని ఆయా గ్రామాల హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాముల భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాపుగల్లు యం పి ఆర్ యూత్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి



కోదాడ రూరల్ మే 21(వుదయం)కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి యం పి ఆర్ యూత్ నాయకులు నూకతొట్టి త్రినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డి సి సి బి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ దేశానికి ఐ టి రంగాన్ని పరిచయం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసాని శ్రీను,వీరయ్య, మీగడ లింగయ్య, అన్నాబత్తుల సుబ్బారావు, జిల్లపల్లి శ్రీనివాసరావు,రేవూరి సత్యనారాయణ,నంబూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

-రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు...



మెట్ పల్లి మే 21 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో గల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో నవభారత నిర్మాత భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యులు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ నిరుద్యోగ యువతకు యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి మొగిలి రాజేందర్ గోపిడి నరేష్ కోరే రాజ్ కుమార్ గుండు గణేష్ సింగ్ మణి రోహిత్ భవాని శంకర్ హర్ష అబు బకార్ మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్






# ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్..

## దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి. సిట్రోయెన్ సీ3 కారు రూ. 6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ. 93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు. టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ. 7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ. 81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు.



# పసిడి ప్రియులకు షాక్..

గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ. 2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ. 2400 మేర ధర పెరిగి రూ. 97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ. 89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ. 100 మేర ధర తగ్గి.. రూ. 96,900 లుగా ఉంది. హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ. 1,07,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ. 1,07,900లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 89,450, 24 క్యారెట్ల ధర రూ. 97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ. 89,300, 24 క్యారెట్ల ధర రూ. 97,420 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 89,300, 24 క్యారెట్ల రేటు రూ. 97,420 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 89,300, 24 క్యారెట్ల ధర రూ. 97,420 గా ఉంది.

# ఎగుమతులతో ఇతర దేశాల

## మతిపోగొడుతున్న భారత్..

భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల



విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# అందరికీ నచ్చే కొత్త స్కూటర్..

ఆధునిక కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల విక్రయాలు జోరుగా సాగుతున్నప్పటికీ పెట్రోలుతో నడిచే వాహనాలకు డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. మంచి పనితీరుతో ఇవి ప్రజల నమ్మకాన్ని పొందాయి. అలాంటి వాటిలో సుజుకీ యాక్సెస్ స్కూటర్ ఒకటి. ఎలక్ట్రిక్ వాహనాల హవాలోనూ దీని విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైడ్ కనెక్ట్ పేరుతో సుజుకి యాక్సెస్ కొత్త ఎడిషన్ ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ప్రత్యేక డిజైన్, ఆకర్షణీయమైన రంగులతో ఆకట్టుకుంటోంది. మన దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్లలో సుజుకి యాక్సెస్ ఒకటి. దీనిలో కొత్త ఎడిషన్ ను సుజుకి మోటార్ సైకిల్ ఇండియా విడుదల చేసింది. దీని ధరను రూ. 1,01,900 (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. 4.2 అంగుళాల కలర్ డీఎఫ్ టీ డిస్ ప్లేలో విజువల్స్ చాలా స్పష్టంగా కనిపిస్తాయి.



పెర్ల్ మ్యాట్ ఆక్వా సిల్వర్ అనే కొత్త రంగులో దీన్ని తీసుకువచ్చారు. అలాగే ప్రస్తుతం ఉన్న మోటాలిక్ మ్యాట్ నంబర్ 2, మోటాలిక్ మ్యాట్ స్టెల్లార్ బ్లూ, పెర్ల్ గ్రేస్ వైట్, సాలిడ్ ఐస్ గ్రీన్ అనే రంగుల్లో కూడా అందుబాటులో ఉంది. కొత్త స్కూటర్ లో 124 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ కంపెనీకి చెందిన అన్ని 125 మోడళ్లలోనూ దీన్నే వినియోగిస్తున్నారు. ఈ ఇంజిన్ నుంచి 6500 ఆర్పీఎం వద్ద 8.31 బీహెచ్ పీ శక్తి, 5000 ఆర్పీఎం వద్ద 10.2 ఎన్ ఎం గరిష్ట టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ ఫ్యూయల్ ఇంజెక్షన్, సీవీటి ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కిక్ - ఎలక్ట్రిక్ స్టార్టర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఇతర ప్రత్యేకతల్లోకి వెళితే స్కూటర్ ముందు భాగంలో ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, వెనుక భాగంలో ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ ఏర్పాటు చేశారు. వన్ పుష్ సెంట్రల్ లాక్ సిస్టమ్, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఆకట్టుకుంటున్నాయి. సుజుకీ ఇంజిన్ కిల్ స్విచ్, యూఎస్ బీ పోర్టు, ముందు భాగంలో యుటిలిటీ పాకెట్లు, రెండు హుక్కులు, సీటు కింద రెండు హుక్కులు, స్టోరేజీ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. సుజుకి యాక్సెస్ రైడ్ కనెక్ట్ ఎడిషన్ స్కూటర్ 46 కిలోమీటర్ల మైలేజీ ఇస్తోంది. టెలిస్కోపిక్ యూనిట్లు, వెనుక భాగంలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ సస్పెన్షన్, ముందు భాగంలో డ్రమ్, డిస్క్ బ్రేకులు, వెనుక వైపు డ్రమ్ బ్రేకులు అమర్చారు.

ఈ స్కూటర్ ఫ్యూయల్ ట్యాంకు కెపాసిటీ 5.3 లీటర్లు. బరువు సుమారు 106 కిలోలు. కాగా.. సుజుకి మోటారు సైకిల్ ఇండియా ప్రైవేటు లిమిటెట్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ ముత్రేజా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రాకపోకలకు వీలుగా ఉండేలా కొత్త స్కూటర్ ను తయారు చేశామన్నారు. ట్రాఫిక్ రద్దీలోనూ చాలా సులువుగా డ్రైవింగ్ చేసుకోవచ్చన్నారు. కలర్ టీఎఫ్ టీ డిజిటల్ డిస్ ప్లే, ఆకర్షణీయమైన రంగుతో అందంగా తీర్చిదిద్దాం. విశ్వసనీయత, సౌకర్యం, సామర్థ్యానికి ఈ స్కూటర్ నిదర్శనంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# మన ఆర్థిక వ్యవస్థకు ఐక్యరాజ్యసమితి కితాబు

భారతీయులందరూ గర్వపడే ఓ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉంటే, భారతదేశం మాత్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని తెలిపింది. ఇది మన పాలకులు, ప్రజలు, వ్యాపారవేత్తల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ఓ నివేదికలో వెల్లడించింది. దానిలో మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదలను కొనియాడింది. ఈ నివేదికను ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (డీఈఎస్ఏ)లోని ఆర్థిక విశ్లేషణ, విధాన విభాగంలోని గ్లోబల్ ఎకనామిక్ మానిటరింగ్ బ్రాంచ్ తయారు చేసింది. ఐక్యరాజ్యసమితి నివేదికలో అనేక విషయాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత దేశ ఆర్థిక వృద్ధిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఇది పెద్ద దేశాల ఆర్థిక వ్యవస్థ కంటే అత్యధికమని తెలిపింది. ఈ ప్రగతి 2026 వరకూ కొనసాగుతుందని, మొత్తానికి 6.4 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025లో 2.4 శాతానికి మందగిస్తుందని అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదాలు ఎక్కువయ్యాయి. దేశాల విధానాల్లో మార్పులు సంభవించాయి. దీంతో పెట్టుబడుల్లో క్షీణత ఏర్పడింది. ఇదే సమయంలో భారత దేశంలో అభివృద్ధి గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయి.

# దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి.

ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలుస్తుండటంతో మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఈరోజు ఉదయం 9 గంటల 28 నిముషాలకు సెన్సెక్స్ 159 పాయింట్ల లాభంతో 81,345 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 43 పాయింట్ల లాభంతో 24,727 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో . సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, బజాజ్‌ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.39 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,307 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అయితే అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ 500.. 0.39 శాతం, డోజోన్స్ 0.27 శాతం, నాస్‌డాక్ 0.38 శాతం మేర నష్టపోయాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ 0.69 శాతం, షాంఘై 0.38 శాతం, హాంగ్‌సెంగ్ 0.70 శాతం లాభంతో కదలాడుతున్నాయి. ఇక జపాన్ నిక్కీ మాత్రం 0.10 శాతం నష్టంతో కదలాడుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ. 10,016 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ. 6,738 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# జాతీయం – అంతర్జాతీయం

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి. ఈ సందర్భంగా రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. కాగా, రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశానికి గొప్ప కుమారుడు అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్ట్ చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. భారతదేశానికి గొప్ప కుమారుడైన రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## బుకర్ ప్రైజ్ గెలుచుకున్న బాను ముస్తాక్ కన్నడ రచన 'హార్ట్‌లాంప్'

ప్రముఖ న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి బాను ముస్తాక్ రచించిన చిన్నకథల సంకలనం 'హార్ట్‌లాంప్' ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ బహుమతిని గెలుచుకుంది. హార్ట్‌లాంప్ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్న మొదటి కన్నడ పుస్తకంగా నిలిచింది. టేట్ మోడరన్‌లో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఆరు శీర్షికలలో ముస్తాక్ రచన ఎంపికైంది. కుటుంబం, సమాజ ఉద్రిక్తతలను "చమత్కారమైన, స్పష్టమైన, వ్యావహారిక, హృదయాన్ని కదిలించే మరియు ఉత్తేజపరిచే" రూపంలో అందించిన ముస్తాక్ శైలి న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువాదించిన రచయిత దీపా భస్తితో కలిసి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముస్తాక్ హాజరయ్యారు. ఈ బహుమతి వైవిధ్యానికి దక్కిన విజయంగా ఆమె అభివర్ణించారు. "ఏ కథ కూడా చిన్నది కాదనే నమ్మకం నుండి ఈ పుస్తకం పుట్టింది, మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం మొత్తం బరువును కలిగి ఉంటుంది" అని ముస్తాక్ అన్నారు. " మనల్ని తరచుగా



విభజించడానికి ప్రయత్నించే ప్రపంచంలో సాహిత్యం అనేది ఒకరి మనస్సులలో ఒకరు జీవించగలిగే పవిత్ర స్థలాల్లో ఒకటిగా మిగిలిపోయింది, అయితే కొన్ని పేజీల కోసం మాత్రమే" అని అన్నారు. నా అందమైన భాషకు ఇది ఎంత అందమైన విజయం అని దీపా భస్తీ పేర్కొన్నారు. బహుమతి కింద వచ్చే నగదును (జిబిపి 5,000) రచయిత మరియు అనువాదకులు పంచుకుంటారు. బుకర్ ప్రైజ్ గెలుచుకున్న ముస్తాక్‌కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అభినందనలు తెలిపారు. ఇది మొత్తం కన్నడిగ సమాజానికి ఒక వేడుక అని అన్నారు. ముస్తాక్ కన్నడ జెండాను అంతర్జాతీయ వేదికపై ఎగురవేశారని అన్నారు. 2024 మే మరియు 2025 ఏప్రిల్ మధ్య బ్రిటన్ మరియు ఐర్లాండ్‌లో ఆంగ్లంలోకి అనువదించబడి ప్రచురించబడిన దీర్ఘరూప కల్పిత రచనలు లేదా చిన్న కథల సంకలనాలను వార్షిక బహుమతి జరుపుకుంటుంది. బార్బరా జె. హావ్లాండ్ డానిష్ నుండి అనువదించిన సోల్వేజ్ బాలే రచన 'ఆన్ ది కాలిక్యులేషన్ ఆఫ్ వాల్యూమ్', హెలెన్ స్టీవెన్సన్ రాసిన ఫ్రెంచ్ నుండి అనువదించిన విన్సెంట్ డెలెక్రోయిక్స్ రచన 'స్మాల్ బోట్', జపనీస్ నుండి ఆసా యోనెడా రాసిన హిరోమి కవాకామి రాసిన 'అండర్ ది ఐ ఆఫ్ ది బిగ్ బర్డ్ ', సోఫీ హ్యూస్ రాసిన ఇటాలియన్ నుండి అనువదించిన విన్సెంజో లాట్రోనికో రాసిన 'పర్ఫెక్షన్', మార్క్ హచిన్సన్ రాసిన ఫ్రెంచ్ నుండి అనువదించిన అన్నె సెర్రె రాసిన 'ఎ లెపర్డ్ స్కిన్ హాట్'లు ఈ జాబితాలోని ఇతర ఐదు పుస్తకాలు.

## నాలుగైదు రోజుల్లో కేరళకు రుతుపవనాలు

న్యూఢిల్లీ : మరో నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయి. సాధారణంగా రుతు పవనాలు వచ్చే జూన్ 1వ తేదీ కన్నా చాలా ముందుగానే కేరళను చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం పేర్కొంది. మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ నెల 22 నాటికి కర్ణాటక తీరంలో అల్పపీడనం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ఈ నెల 22 నాటికి అల్పపీడనంగా మారుతుందని, ఆ తరువాత మరింత తీవ్రమవుతుందని ఐఎండి పేర్కొంది. ఈ నెల 24 వరకూ ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, బీహార్, జార?ండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలో ప్రవేశిస్తే%%% దేశమంతటా వర్షాలు ప్రారంభవుతాయి. జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయువ్య భారతదేశం నుంచి సెప్టెంబర్ 17తో రుతు పనవనాల ఉపసంహరణ మొదలై అక్టోబర్ 15 నాటికి ముగుస్తుంది. రుతుపవనాలు ఈ నెల 27నాటికి కేరళను తాకే అవకాశం ఉందని గతంలో ఐఎండి అంచనా వేసిన సంగతి తెలిసిందే. ఊహించిన విధంగా రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తే.. 2009 మే 23 తర్వాత, రుతుపవనాలు భారత్‌లోకి అతిత్వరగా ప్రవేశించిన సంవత్సరంగా ఈ ఏడాది నిలుస్తుందని ఐఎండి పేర్కొంది. గతేడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న, 2019లో జూన్ 8న, 2018లో మే 29న రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుందని ఏప్రిల్‌లో ఐఎండి అంచనా వేసింది. ఎల్‌నినో పరిస్థితులు ఉండవని స్పష్టం చేసింది. ఎల్‌నినోతో భారత్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది.

## స్కూల్ బస్సును ఢీకొట్టిన సూసైడ్ కారు బాంబు..

పాకిస్తాన్‌లోని ఓ పాఠశాల బస్సుపై ఆత్మాహుతి కారు బాంబు దాడి జరిగింది. ఈ దాడిలో నలుగురు చిన్నారులు మరణించారని, మరో 38 మంది గాయపడ్డారని అధికారులను వెల్లడించారు. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని ఖుజ్దార్ జిల్లాలో స్కూల్ బస్సు పిల్లలను పాఠశాలకు తీసుకెళుతుండగా ఈ దాడి జరిగిందని స్థానిక డిప్యూటీ కమిషనర్ యాసిర్ ఇక్బాల్ తెలిపారు. ఈ దాడిలో గాయపడిన పలువురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ దాడికి ఏ టెర్రర్ గ్రూపు ఇంకా స్పందిచలేదు. ఈ ఆత్మహుతి దాడి పాకిస్తాన్ అంతర్గత మంత్రి మొహ్సిన్ నక్వీ తీవ్రంగా ఖండించారు. చిన్నారుల మరణాలపై విచారం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా అమాయక ప్రాణాలను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడిని అనాగరికత చర్యగా అభివర్ణించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తను చంపిన మరో భారతీయుడు

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ వ్యాపారవేత్తపై మరో భారతీయుడు దాడి చేసి హతమార్చిన ఘటన టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో ఒక బస్సులో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు భారతీయ సంతతికి చెందిన అక్షరు గుప్తా (30) హెల్త్- టెక్ స్టార్టప్ కంపెనీకి సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. మే 14వ తేదీన టెక్సాస్‌లో ఓ బస్సులో ప్రయాణిస్తుండగా బస్సులో వెనక కూర్చొన్న గుప్తాపై మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి హతమార్చాడు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గుప్తాను ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే అతడు మృతి చెందాడు. ఎలాంటి ఘర్షణ చోటుచేసుకోకపోయినా కండేల్ దాడి చేసినట్లు సీసీటీవీ దృశ్యాల



ఆధారంగా బయటపడిందని, వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి పట్టుకున్నామని, అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు. తన కొత్త ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్లను కలిశారు.

## మూడేళ్ల ప్రాక్టీస్ తప్పనిసరి



న్యూఢిల్లీ : మున్సిఫ్ మెజిస్ట్రేట్లుగా జ్యుడీషియల్ సర్వీసులలో ఎంట్రీ లెవల్ జ్యుడీషియల్ పోస్టులకు దరఖాస్తు చేసే న్యాయవాదులు కనీసం మూడు సంవత్సరాల పాటు లీగల్ ప్రాక్టీస్ చేసి ఉండాలన్న నిబంధనను సుప్రీంకోర్టు మంగళవారం తిరిగి ప్రవేశపెట్టింది. న్యాయమూర్తులకు తగినంత ప్రాక్టికల్ అనుభవం లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని అభిప్రాయపడింది. ఈ నిబంధనను 2002లో తొలగించారు.

కొత్తగా న్యాయ శాస్త్ర పట్టా పుచ్చుకున్న వారిని ఎలాంటి ప్రాక్టికల్ అనుభవం లేకుండానే జ్యుడీషియల్ సర్వీసులలోకి అనుమతించడం వల్ల పలు సమస్యలు వస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవారు, న్యాయమూర్తులు జస్టిస్ ఎజి మసిహ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన సుప్రీం బెంచ్ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. 'సివిల్ జడ్జిల (జూనియర్ డివిజన్) పరీక్షకు దరఖాస్తు చేసుకునే వారికి మూడు సంవత్సరాల కనీస ప్రాక్టీస్ అవసరమని మేము భావిస్తున్నాము. దీనికి అనుగుణంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను సవరించాల్సి ఉంటుంది' అని న్యాయస్థానం తెలిపింది. అభ్యర్థి లీగల్ ప్రాక్టీస్ అనుభవాన్ని బార్‌లో పది సంవత్సరాల అనుభవం ఉన్న న్యాయవాది ధ్రువీకరించాలి. క్లర్కుగా పనిచేసిన అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

జ్యుడీషియల్ సర్వీసులలో చేరే వారు జడ్జి స్థానంలో కూర్చోవడానికి ముందు సంవత్సరం పాటు శిక్షణ పొందాల్సి ఉంటుంది. 'గత 20 సంవత్సరాలుగా బార్‌లో ఒక్క రోజు అనుభవం లేకపోయినప్పటికీ కొత్తగా వచ్చిన లా పట్టభద్రులను జ్యుడీషియల్ అధికారులుగా నియమించారు. వీరితో అనేక సమస్యలు వస్తున్నాయి' అని బెంచ్ వివరించింది. ఈ నిబంధన భవిష్యత్ నియామకాలకు మాత్రమే వర్తిస్తుందని, ప్రస్తుత రిక్రూట్‌మెంట్ ప్రక్రియలపై ఎలాంటి ప్రభావం చూపబోదని స్పష్టం చేసింది.

## ఇజ్రాయిల్ దాడుల్లో మరో 73 మంది మృతి

గాజా వ్యాప్తంగా తన సైనిక చర్యలను విస్తరిస్తున్నట్లు ఆదివారం ఇజ్రాయిల్ ప్రకటించిన నేపథ్యంలో బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా దేశాలు ఆ చర్యను తీవ్రంగా ఖండించాయి. గాజాలో ప్రజలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు భరించరాని స్థితికి చేరుకున్నాయని విమర్శించాయి. ఈ మేరకు మూడు దేశాలు సంయుక్తంగా ఒక ప్రకటన జారీ చేశాయి. ఈ సమస్యకు రెండు దేశాల ఏర్పాటే పరిష్కారమని, ఈ దిశగా తాము పాలస్తీనా దేశాన్ని గుర్తించడానికి కట్టుబడ్డామని ఆ ప్రకటన పేర్కొంది. గాజాలోకి పరిమిత స్థాయిలోనే ఆహారం పంపేందుకు అనుమతిస్తామంటూ ఇజ్రాయిల్ చేసిన ప్రకటనను తీవ్రంగా నిరసించాయి. అది పూర్తిగా అరకొర చర్య కాగలదని వ్యాఖ్యానించాయి. గాజా విధ్వంసానికి సంబంధించి ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉపయోగించిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. శాశ్వతంగా ప్రజలను నిర్వాసితులను చేయడం అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించడమేనని తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వం చేపట్టే ఈ దారుణ చర్యలను తామెంత మాత్రమూ సహించబోమని స్పష్టం చేశాయి. దీనిపై నిర్దిష్ట చర్యలు తీసుకుంటామని ఆ దేశాలు ప్రకటించాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో కొంతమంది వ్యక్తులు, గ్రూపులపై బ్రిటన్ ఆంక్షలు విధించింది. పాలస్తీనియన్లపై హింసాత్మక చర్యలకు పాల్పడినవారిలో వీరున్నారని పేర్కొంది. గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. గాజా వ్యాప్తంగా సోమవారం రాత్రి నుండి మంగళవారం ఉదయం వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 73మంది మరణించారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు. ఉత్తర గాజాలోని ఒక ఇల్లు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన పాఠశాల భవనంపై జరిపిన రెండు దాడుల్లో 22మంది మరణించారని, వారిలో సగం మందికి పైగా మహిళలు, చిన్నారులేనని తెలిపారు.

## శాంతి మెమొరాండం రూపొందించాలి



మాస్కో : ఉక్రెయిన్ ఘర్షణలను పరిష్కరించే దిశగా తీసుకునే తదుపరి చర్య, శాంతిని నెలకొల్పడం కోసం సూత్రాలు, కాల క్రమాన్ని (టైమ్‌లైన్) వివరించే మెమొరాండం అయి వుండాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో దాదాపు రెండు గంటల పాటు మాట్లాడిన ఫోన్ కాల్‌లో ఈ మేరకు అంగీకారం కుదిరిందని చెప్పారు. ఈ శాంతి మెమొరాండాన్ని ఖరారు చేయడానికి గడువు అంటూ విధించలేదని మంగళవారం ఉదయం క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్ విలేకర్లకు చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఇది జరిగేలా చూడాలని మాత్రమే ఇరువురు నేతలు పేర్కొన్నారని తెలిపారు.

రష్యా, ఉక్రెయిన్‌లు తమ తమ పద్ధతిలో మెమొరాండాలు రూపొందించుకోవచ్చని అన్నారు. ఆ తర్వాత ఆ రెండింటినీ కలిపి ఒక రూపానికి తీసుకురావాల్సిన అవసరం వుంటుందని, దీనికోసం జరిగే చర్చలు క్లిష్టంగా వుంటాయని చెప్పారు. పుతిన్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ, తమదైన మెమొరాండం రూపొందించడానికి ముందుగా మాస్కో ప్రతిపాదన కోసం వేచి చూస్తామని చెప్పారు. ఫోన్‌కాల్‌లో జరిగిన సంభాషణ ప్రోత్సాహకరంగా వుందని పుతిన్, ట్రంప్‌లు వ్యాఖ్యానించారు. ఎలాంటి అరమరికలు లేకుండా చర్చించామని పుతిన్ చెప్పారు. ఇరు పక్షాలకు అనుగుణంగా కొన్ని సర్దుబాట్లను కనుగొనాల్సిన అవసరం వుందని అన్నారు. రెండు వారాల్లోనే పురోగతి వుంటుందని భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. 'దీన్ని పరిష్కరించాలని పుతిన్ కోరుకోవడం లేదని నేను భావించినట్లైతే ఇక దాని గురించి నేను మాట్లాడను కూడా.' అని ట్రంప్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. శాంతి ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించడం సవాలు వంటిదని ట్రంప్ అన్నారు. ఎందుకంటే ఇందులో లోతైన అసమానతలు, అతి పెద్దవైన ఇగోలు ఇమిడి వుంటాయన్నారు. జెలెన్ స్కీ కూడా బలమైన వ్యక్తే, ఆయనతో వ్యవహరించడం కూడా అంత తేలికేమీ కాదని అన్నారు. రష్యా, ఉక్రెయిన్ తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభించాలని అన్నారు.

## నా గొంతు నొక్కేందుకే భయపెడుతున్నారు

న్యూఢిల్లీ : భారతీయ రిజిస్ట్రేషన్ కలిగిన తన ఓవర్‌సీస్ పౌరసత్వాన్ని (ఒసిఐ) రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బ్రిటన్‌లో నివసిస్తున్న భారత సంతతికి చెందిన విద్యావేత్త, రచయిత నిటాషా కౌల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గొంతు నొక్కే ఉద్దేశంతో ప్రభుత్వం భయపెడుతోందని విమర్శించారు. లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ మినిస్టర్‌లో రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాల ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కౌల్‌కు ఆదివారం కేంద్రం నోటీసులు అందజేసింది. రచనలు, ప్రసంగాలు, పాత్రికేయ విధుల ద్వారా వివిధ అంతర్జాతీయ వేదికలు, సామాజిక మాధ్యమాలలో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు ఒసిఐని రద్దు చేశామని ప్రభుత్వం ఆ నోటీసులో తెలియజేసింది. ఇలా జరగడానికి కారణాలేమిటో తెలుసుకోలేకపోతున్నానని కౌల్ చెప్పారు. పహల్గాం దాడి జరిగిన రెండు రోజుల తర్వాత కాశ్మీరీ పండిట్ అయిన కౌల్ 'ది కాన్వర్‌సేషన్' అనే పత్రికకు వ్యాసం రాశారు. ప్రాంతీయ సంక్లిష్ట రాజకీయాలను ఆమె అందులో విశ్లేషించారు. అల్ జజీరా ఛానల్‌కు కూడా ఆమె ఇంటర్వ్యూ ఇచ్చారు. దానిని యూట్యూబ్ ఇండియా నుండి తొలగించారు. ఇంతకీ ఆమె ఆ వ్యాసంలో ఏం రాశారంటే.

. 'ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానాలు కావాల్సి ఉంది. ఎలాంటి భద్రతా లోపాలు జరిగాయి? వాటికి బాధ్యులెవరు? జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడికి కారణమైన విధానపరమైన వైఫల్యాలేమిటి? ప్రభుత్వంలో ఎవరు జవాబుదారీ వహిస్తారు? ఈ దాడి నుండి మనం తీసుకోగల పాఠాలు ఏమిటి? ప్రస్తుతం హర్యానా పోలీసుల అదుపులో ఉన్న అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూదాబాద్ ఉదంతాన్ని కూడా ఆమె



ప్రస్తావించారు. ఏ వ్యవస్థ కూడా పరిపూర్ణమైనది కాదని అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలపై నిటాషా కౌల్ తరచూ వ్యాసాలు రాస్తుంటారు. 2019లో అమెరికాకు చెందిన విదేశీ వ్యవహారాల సభా కమిటీ ముందు ఆమె సాక్ష్యం కూడా ఇచ్చారు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో మానవ హక్కులకు ఏ విధంగా భంగం కలుగుతోందో అక్కడ వివరించారు. ప్రభుత్వంతో తలపడడం కౌల్‌కు ఇదేమీ మొదటిసారి కాదు. గత సంవత్సరం బెంగళూరులో రాజ్యాంగంపై కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కాకుండా ఆమెను అడ్డుకున్నారు. గత కొద్ది వారాలుగా ఆమె మీడియా సెన్సార్‌షిప్పునకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సామాజిక మాధ్యమాలలో కౌల్‌ను కించపరుస్తూ అనేక పోస్టులు వస్తున్నాయి. ఆమెను 'జిహాదీ వధువు'గా అభివర్ణిస్తూ పాక్ పౌరసత్వానికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సలహా ఇస్తున్నారు.

## నటి రన్యా రావు గోల్డ్ స్మగ్లింగ్ కేసు..

కర్ణాటకలో సంచలనం సృష్టించిన నటి రన్యా రావు బంగారు స్మగ్లింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో భాగంగా బుధవారం కర్ణాటకలో ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ కేసులో రాష్ట్ర హోం మంత్రి జి. పరమేశ్వరకు సంబంధించిన ఒక మెడికల్ కాలేజీపై ఈడీ దాడి చేసింది. శ్రీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఛైర్మన్‌గా హోంమంత్రి పరమేశ్వర ఉన్నట్లు ఈడీ తెలిపింది. కాగా, గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతోపాటు తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. అయితే, కేంద్రం ముగ్గురిపై కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది.

## యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా లేదు

యుద్ధం ముగింపునకు తాము సిద్ధంగా ఉన్నా, రష్యా మాత్రం సిద్ధంగా ఉన్నట్టు కనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్ష చర్చలకు మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇరు దేశాల అధ్యక్షులతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. " యుద్ధంలో వేం చాలా కోల్పోయాం. దీన్ని ముగించడం మాకు చాలా ముఖ్యం. అందుకు మేం సిద్ధం. కానీ రష్యా అందుకు సుముఖంగా ఉన్నట్టు కనిపించడం లేదు. మేము వారిని నమ్మం. ముందుగా కాల్పుల విరమణకు వారు అంగీకరించాలి. ఆ తర్వాత



యుద్ధాన్ని పూర్తిగా ఆపేయాలి. ఇదే మేం కోరుతున్నాం. ఎలాంటి షరతులు లేకుండా ఈ కాల్పుల విరమణను ప్రతిపాదించినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు " అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా ఈ హత్యలు ఆపేందుకు సిద్ధంగా లేకుంటే దానిపై ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. మాస్కోపై ఒత్తిడి తెచ్చి కీవ్‌లో శాంతి నెలకొల్పాలన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, ట్రంప్ దాదాపు 2 గంటల పైనే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ ఇరు దేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చక్కని ఆరోగ్యం

## మలబద్ధకంతో ఇబ్బందిపడుతున్నారా..

ప్రస్తుతం చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకం ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ఒకసారి మలబద్ధకం బారిన పడితే అది ఎక్కువ కాలం తగ్గదు. మలబద్ధకం విషయంలో.. కొన్ని ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిని ఉపయోగించడం వలన మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలు చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకంతో బాధపడుతున్నారు. కడుపు శుభ్రం కాకపోతే రోజంతా నీరసం, సోమరితనం, చిరాకు ఉంటాయి. మలబద్ధకం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. దీనితో మలబద్ధకంతో బాధపడేవారు తరచుగా వైద్య చికిత్స తీసుకుంటున్నారు. మందు తీసుకున్న సమయంలో ఈ సమస్య కొంతవరకు తగ్గుతుంది. మందులు ఆపివేసినప్పుడు మళ్ళీ మొదలవుతుంది. అయితే ఈ మలబద్ధకం సమస్యకు బెస్ట్ సొల్యూషన్ ఆయుర్వేదం అని నిపుణులు చెబుతున్నారు. ఎవరైనా మలబద్ధకంతో బాధపడుతుంటే ఈ ఆయుర్వేద మందులు తీసుకోవచ్చు. మలబద్ధకం ఒక తీవ్రమైన సమస్య. అయితే



ఎక్కువ మందికి ఈ సమస్య తప్పుడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా వస్తుంది. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం ఈ సమస్యకు మూల కారణం. మలబద్ధకంలో అనేక రకాలు ఉన్నాయి. సాధారణంగా మనకు దానిలో ఒక రకం మాత్రమే తెలుసు. టాయిలెట్ నుంచి వచ్చిన తర్వాత కూడా కడుపు శుభ్రంగా లేదు. ఒకటి కంటే ఎక్కువసార్లు ఫ్రెష్ అప్ అవ్వాల్సి ఉన్నా.. టాయిలెట్‌లో ఎక్కువ సమయం గడపడం కూడా మలబద్ధకానికి సంకేతం. ఇలాంటి ఆరోగ్య సమస్యకు చక్కటి పరిష్కరం ఆయుర్వేద మేడిసిన్స్. అవి మలబద్ధకం సమస్యకు చక్కటి ఉపశమనం కలిగిస్తాయి. ఎలాంటి మలబద్ధకం నుంచి అయినా ఉపశమనం పొందడానికైనా ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిలో త్రిఫల, ఇసబ్‌గోల్, అలోవెరా జ్యూస్, అభయారిష్ట కూడా ఉన్నాయి. త్రిఫల చూర్ణంని ఉసిరి, కరక్కాయ, తానికాయల వంటి మూలికల మిశ్రమం. ఇసబ్‌గోల్ ఒక సహజ ఫైబర్ మూలం. ఇది జీర్ణ ప్రక్రియ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కలబంద రసంలో ఫైబర్, ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అభయారిష్ట దీర్ఘకాలిక మలబద్ధకం చికిత్సకు ఉపయోగిస్తారు. రాత్రి సమయంలో ఒక చెంచా త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇసాబ్‌గోల్‌ను రాత్రిపూట గోరువెచ్చని నీరు లేదా పాలతో కలిపి ఒకటి లేదా అర టీస్పూన్ కూడా తీసుకోవచ్చు. ఉదయం పరగడుపున కలబంద రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అభ్యరిష్టను డాక్టర్ సలహా మేరకు తీసుకోవాలి. దీనితో పాటు, క్యారెట్, బీట్‌రూట్, సొరకాయ, దానిమ్మ , ఆపిల్ మిశ్రమ రసం తాగడం వల్ల కూడా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు, అయితే ఉదయం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

## జీవన శైలితో పొంచి ఉన్న ముప్పు..



చెడు జీవనశైలి కారణంగా.. దేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. దీనిని ఇప్పుడు ఆపకపోతే రానున్న రెండు దశాబ్దాలలో దేశ పౌరులలో మూడింట ఒక వంతు మంది ఈ వ్యాధికి బలైపోవచ్చు. ఇది కేవలం ఒక వ్యాధి మాత్రమే కాదు.. అనేక వ్యాధులకు తల్లి కూడా. నిపుణులు ఈ వ్యాధిని సునామీ లాంటిదని అభివర్ణించారు. ఈ వ్యాధిని ఇప్పుడే నియంత్రించకపోతే.. భవిష్యత్తులో దేశ ఆరోగ్య నిర్మాణం, ఆర్థిక ఉత్పాదకత తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. మారిన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. పిల్లలు కూడా దీనికి బలైపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా అనేక ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ వ్యాధి సునామీగా మారి రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశాన్ని తాకవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న 35 శాతం కంటే ఎక్కువ మంది ఈ వ్యాధికి బలైపోయే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఏమిటి? ఇది ఎందుకు అంత వేగంగా వ్యాపిస్తోంది? ఈ వ్యాధి అనేక ఇతర వ్యాధులకు మూలకారణంగా చెప్పబడింది. ఈ వ్యాధి టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయం, హార్మోన్ల రుగ్మతలు, పిల్లలను కనలేకపోవడం, కొన్ని క్యాన్సర్లు వంటి వ్యాధుల పెరుగుదలకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. ఈ వ్యాధి దేశంలో ఒక సంక్షోభంగా మారుతోంది. ఈ వ్యాధికి ప్రధాన కారణం చెడు జీవనశైలి, మారిన దినచర్య, ఆహారపు అలవాట్లు.

ఈ వ్యాధి పిల్లలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధిని స్థూలకాయం అంటారు. ది లాన్సెట్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. 2050 నాటికి భారతదేశ జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు మంది లేదా 449 మిలియన్ల మంది ఊబకాయంతో బాధపడే అవకాశం ఉంది. ఎ××మీ లోని మెడిసిన్ విభాగంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ నిశ్చల్ ప్రకారం 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల వారిలో అంటువ్యాధులు కాని వ్యాధుల పెరుగుదల ఆందోళనకరంగా ఉంది. దీనికి ప్రధాన కారణం స్థూలకాయం. అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు.. డీన్ డాక్టర్ రాజేష్ ఉపాధ్యాయ్ ప్రకారం ఊబకాయ సమస్యని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఇది దేశ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, ఆర్థిక ఉత్పాదకతపై కూడా తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. అంటువ్యాధిలా పెరుగుతున్న ఈ ఊబకాయం వ్యాధిని ఆపడానికి పెద్ద ఎత్తున ప్రణాళికలను రచించాలి.. ఊబకాయం గురించి ప్రజలను అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ వ్యాధి జీవనశైలికి నేరుగా సంబంధించినది.

చిన్న వయసులోనే పిల్లలు దీని బాధితులుగా మారుతున్నారు. దీనిని నివారించడానికి, పాఠశాలల నుండే అవగాహన కల్పించడానికి ప్రయత్నాలు జరగాలి. పిల్లలకు ఏది మంచిదో, ఏది చెడ్డదో వారి ఆరోగ్యానికి చెప్పాలి. ఇది మాత్రమే కాదు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాల్సిన అవసరం కూడా ఉంది. ఇప్పటి నుండే దీని కోసం ప్రయత్నాలు చేయకపోతే,

రెండు దశాబ్దాల తర్వాత దేశ ఆరోగ్యం పూర్తిగా క్షీణించవచ్చు.

## ఆరోగ్యానికి సహజ సంజీవని..



'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి. యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది. ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి. ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది. ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది. ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు. గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి. అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

## జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్‌ఎ, జ, జు, దీ లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది.

దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ జ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

## గుండె సంబంధిత సమస్యలకు ఇది మస్తు పనిచేస్తుందట..!

మనలో చాలా మంది తినే ఆహారం ఆరోగ్యానికి మంచిదో కాదో ఆలోచించకుండా తింటున్నాం. ముఖ్యంగా కొలెస్ట్రాల్ సమస్య ఉన్న వాళ్లు తినే ప్రతిదీ శరీరం పై ప్రభావం చూపిస్తుంది. కొన్ని సహజ పదార్థాలు దీన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాటిలో వెల్లుల్లి ఒకటి. ఆయుర్వేదం ప్రకారం వెల్లుల్లి శరీరాన్ని శుద్ధి చేస్తుంది. ఇది సహజ వైద్యంలో ముఖ్యమైనది. దీనిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలో బాగా పని చేస్తాయి. అల్లిసిన్, అజోయిన్, డయల్ సల్ఫైడ్ వంటి పదార్థాలు గుండె సంబంధిత సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ వెల్లుల్లిని తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు బ్యాలెన్స్ గా ఉంటాయి. అనారోగ్యకరమైన ఆహారం, తక్కువ శారీరక చలనంతో ఈ రోజుల్లో జీవనశైలి మారిపోయింది. ఈ మార్పులు శరీరంలోని కొవ్వు పెరగడానికి కారణం



అవుతున్నాయి. దాంతో పాటు గుండెపోటు, రక్తనాళాల్లో అడ్డంకులు, ఎక్కువ రక్తపోటు వంటి సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలను తగ్గించడానికి సహజంగా దొరికే వాటిలో వెల్లుల్లి ముఖ్యమైనది. వెల్లుల్లిని పాలలో మరిగించి తింటే మంచి ఫలితం ఉంటుంది. పాలు వేడిగా ఉన్నప్పుడు దానిలో వెల్లుల్లి ముక్కలు వేసి కాసేపు మరిగించాలి. ఇలా తయారైన మిశ్రమం రాత్రి లేదా ఉదయం తినవచ్చు. ఇది శరీరంలో కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్, బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. నెయ్యిలో వేయించి తీసుకోవడం.. ఇది పూర్వ కాలంలో ఎక్కువగా ఉపయోగించబడిన పద్ధతి. నెయ్యిలో వెల్లుల్లిని వేయించి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వాసన కూడా తగ్గుతుంది. మీరు కూరల్లో వాడినా.. తినే ముందు ఒకటి రెండు ముక్కలు తీసుకున్నా మంచిదే. కొలెస్ట్రాల్ ఉన్నవారు నెయ్యి తీసుకోవాలంటే భయపడుతారు. కానీ నెయ్యిని చిన్న పరిమాణంలో వాడితే ఉపయోగమే ఉంటుంది. ఉదయం లేచిన వెంటనే ఒక వెల్లుల్లి రెబ్బను నానబెట్టిన గోరువెచ్చని నీటితో తినడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఇది జీర్ణక్రియ బాగా జరిగేందుకు సహాయపడుతుంది. శరీరం తేలికగా ఉండేలా చేస్తుంది. అయితే ఇది తిన్న తర్వాత కాసేపు నీళ్లు తాగకపోతే మంచిది. పుల్లటి సమస్య ఉంటే ఖాళీ కడుపుతో తినడం కంటే పాలలో మరిగించి తినడం మంచిది. ఎండాకాలంలో వెల్లుల్లి శరీరానికి వేడి చేస్తుంది. అందుకే తక్కువగా మాత్రమే తీసుకోవాలి. నెయ్యిలో వేయించిన వెల్లుల్లి తినడం వల్ల కొన్ని మందుల ప్రభావం మారే అవకాశం ఉంటే డాక్టర్‌ను అడగాలి. ఒకేసారి ఎక్కువగా తినవద్దు. తక్కువగా తినాలి. వెల్లుల్లి సహజంగా దొరికే మధురమైన ఔషధం. దీన్ని తినే విధానం శరీర పరిస్థితి, కాలం, అవసరాన్ని బట్టి మార్చాలి. పాలలో మరిగించినా, నెయ్యిలో వేయించినా, ఖాళీ కడుపుతో తిన్నా మోతాదు అనుసరించాలి.

## పైనాపిల్ తినొచ్చా?

వేసవిలో చాలా మంది పండ్ల రసం తయారు చేసుకుని తాగుతుంటారు. కానీ ఈ సీజన్‌లో పైనాపిల్ జ్యూస్ తయారు చేసి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదా? కాదా? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పైనాపిల్ మంచిదనే అంటున్నారు. రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో చాలా మంది పండ్ల రసం తయారు చేసుకుని తాగుతుంటారు. కానీ ఈ సీజన్‌లో పైనాపిల్ జ్యూస్ తయారు చేసి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదా? కాదా? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పైనాపిల్ మంచిదనే అంటున్నారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి6,



మాంగనీస్, పొటాషియం, ఫోలేట్, ఫైబర్ వంటి ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. పైనాపిల్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది తీవ్రమైన, ప్రాణాంతక గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పైనాపిల్‌లో ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం ఆకలిని తగ్గిస్తుంది. అజీర్ణంతో సహా అనేక కడుపు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను అధికంగా ఉపయోగించే వారి సంఖ్య చాలా ఎక్కువ. దీని వాడకం వల్ల కంటి సమస్యలు కూడా వస్తున్నాయి. అందువల్ల కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పైనాపిల్ తినడం మంచిది. ఇందులో విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. పైనాపిల్‌లో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అందువల్ల ఈ పండు తినడం వల్ల ఎముకలు బలపడతాయి.

# సినిమా

## ఒకప్పుడు కూరగాయలు అమ్మాడు..
# ఇప్పుడు స్టార్ యాక్టర్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది నటులు తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. వీరిలో చాలా మంది బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారే. తమ స్వయం కృషితో సినిమా ఇండడస్ట్రీలో స్టార్స్ గా వెలుగొందిన వారే. ఈ ప్రముఖ నటుడు కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతాడు. ఈ నటుడు ఒకప్పుడు వాచ్‌మెన్‌గా పని చేశాడు. కెమిస్ట్‌గా పనిచేశాడు. కూరగాయలు అమ్మాడు.. ఇలా ఎన్నో రకాల పనులు చేశాడు. అదే సమయంలో సినిమా ఆడిషన్స్ కు హాజరయ్యాడు. మొదట అన్నింటా తిరస్కరణలే. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాడు. మొదట చిన్న చిన్న సినిమాల్లో అవకాశం వచ్చింది. ఎలాంటి మొహమాటం లేకుండా అన్ని పాత్రలు చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ క్రమంగా స్టార్ నటుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ లో ది మోస్ట్ ట్యాలెంటెడ్ అండ్ వెర్స టైల్ యాక్టర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈ యాక్టర్ బాలీవుడ్ తో పాటు తెలుగు, తమిళ్ భాషల్లోనూ సినిమాలు చేస్తోన్నాడు. తన డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే సినిమాకు కోట్లాది రూపాయలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఈ నటుడి ఆస్తి సుమారు రూ. 200 కోట్లకు పైగానే ఉంటోంది. ఇక రాజభవనం లాంటి ఇల్లు, లగ్జరీ కార్లు ఇలా తన పడిన కష్టానికి ఇప్పుడు లగ్జరీ లైఫ్ ను ఆస్వాదిస్తున్నాడీ స్టార్ యాక్టర్. అతను మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఆ మధ్యన విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలో విలన్ గా నటించాడు నవాజుద్దీన్ సిద్దిఖీ. అలాగే ఈ మధ్యన పలు దక్షిణాది సినిమాల్లోనూ మెరుస్తున్నాడు. ఇటీవల ఓ సందర్భంగా మాట్లాడిన నవాజుద్దీన్ తన సినిమా ప్రయాణం గురించి తన అనుభవాలను పంచుకున్నాడు. 'వడోదరలో ఒక నాటకం చూసినప్పుడు నాకు తొలిసారి నటనా అభిరుచి కలిగింది. 'మేము మా కుటుంబంతో కలిసి రాంలీలా నాటకం చూసే వాళ్లం. అదే నాకు నటనతో తొలి పరిచయం. నా స్నేహితుడు ఒకరు రామ్ పాత్ర పోషించాడు. వేదికపై అతన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అప్పుడు రాముడి పాత్రలో నన్ను నేను ఊహించుకునేవాడిని' అని నవాజుద్దీన్ అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. కాగా కళాశాల చదువు పూర్తి చేసిన తర్వాత, నవాజుద్దీన్ వడోదరలో కెమిస్ట్ గా పనిచేశాడు. అతను అక్కడ ఒక నాటకం కూడా చూశాడు. ఆ రాత్రి, నటుడు కావాలనే కల అతని మనసులో బలంగా నాటుకుంది.ఆ తరువాత, నవాజుద్దీన్ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో అడ్మిషన్ పొందాడు. దీంతో అతని ప్రయాణం ముంబై చేరుకుంది. ' నేను ముంబైకి వచ్చినప్పుడు, ప్రతిదీ ఎంత వేగంగా జరుగుతుందో చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ నగరం వేగానికి అలవాటు పడటానికి నాకు ఒక నెల సమయం పట్టింది. నేను ఈ వేగానికి ఎప్పటికీ అలవాటు పడలేనని అనుకున్నాను' అని అప్పటి అనుభవాలను గుర్తు తెచ్చుకున్నాడు నవాజుద్దీన్.






# విడుదల తేదీ ప్రకటించిన 'రానా నాయుడు' సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.




# 'వార్ 2' టీజర్‌కి సూపర్ రెస్పాన్స్

## అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు

నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు. జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. "నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. 'వార్ 2' టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. "వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తెలిపారు. అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. "నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని" అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



# తీవ్రమైన గాయాలతో రాశి ఖన్నా..

హీరోయిన్ రాశి ఖన్నా స్వల్పంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆమె షేర్ చేశారు. ఒక సినిమా షూటింగ్‌లో కథ డిమాండ్ మేరకు చాలా రిష్క్ ఉన్న యాక్షన్ సీన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా 'ది సబర్మతి రిపోర్ట్'తో మెప్పించిన ఆమె 'ఫర్జీ2' వెబ్ సిరీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ఆమెకు గాయాలు అయినట్లు సమాచారం. గాయాలతో ఉన్న ఫోటోలు షేర్ చేసిన రాశి ఖన్నా ఇలా చెప్పుకొచ్చింది. 'ఒక్కోసారి కథ డిమాండ్ చేస్తే గాయలను కూడా లెక్కచేయకూడదు. ఈ క్రమంలో మీ గాయాలు కూడా ఒక్కోసారి మీ శరీరం, మీ శ్వాస మీద ప్రభావం చూపవచ్చు.' అంటూ పోస్ట్ చేసింది. షూటింగ్‌లో చిన్నచిన్న గాయాలైనట్లు రాశి ఖన్నా తెలిపింది. కాగా.. రాశీ ఖన్నా దాదాపు ఒక దశాబ్దం పాటు అనేక తెలుగు, తమిళ స్టార్ హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. 2013లో హిందీ చిత్రం మద్రాస్ కేఫ్‌తో అరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ.. ఆ తర్వాత సౌత్ సినిమాల్లోకి ప్రవేశించింది. ఎందుకంటే ఆమెకు హిందీలో కలిసి రాకపోవడంతో సౌత్‌వైపు అడుగులేసింది. అయితే 2022లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ అనే సైకలాజికల్ క్రైమ్ సిరీస్‌తో హిందీ పరిశ్రమలో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్‌తో కలిసి నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే చిత్రంలో కనిపించనుంది. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ సరసన నటిస్తోంది. ఇందులో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి కూడా హీరోయిన్‌గా చేయనుంది.

## సుమంత్ అనగనగా చిత్రానికి ప్రేక్షకులు ఫిదా..
# స్ట్రీమింగ్ మినిట్స్‌లో రికార్డ్ ఫీట్

టాలీవుడ్ యాక్టర్ సుమంత్ లీడ్ రోల్‌లో నటించిన ఈటీవీ విన్ ఒరిజినల్ చిత్రం అనగనగా సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సుమంత్ వ్యాస్ సార్‌గా నటించాడు. అనగనగా మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిందని తెలిసిందే. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నిజాయితీతో కూడిన స్టోరీ టెల్లింగ్, సుమంత్ ఇతర సహాయ నటీనటుల మధ్య సాగే భావోద్వేగపూరిత సన్నివేశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కాగా ఈ చిత్రం అరుదైన మైల్‌స్టోన్‌ను చేరుకుంది. అనగనగా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. కొత్తదనంతో కూడిన సినిమాలు చేసే విషయంలో ఎప్పుడూ ముందుండే సుమంత్ సరైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చి అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటించగా.. మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్, అనుహాసన్, రాకేశ్ రాచకొండ ఇతర కీలక పాత్రల్లో నటించారు. చందు రవి సంగీతం అందించాడు.



# నా భర్త డీఎంకే లీడర్ల దగ్గరకు నన్ను పంపిస్తున్నాడు



**చెన్నై :** తమిళనాడుకు చెందిన ఒక మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. రాజకీయా నేతలతో గడపాలని తన భర్త ఒత్తిడి చేస్తున్నాడని, 20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకుల వద్దకు పంపడమే అతని పని అంటూ సంచలన ఆరోపణలు చేసింది. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ యూత్ వింగ్ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న దేవసేయల్ అనే వ్యక్తి భార్య ఈ ఆరోపణలు చేసింది. 40 ఏళ్ల దేవసేయల్.. తనను రాజకీయ నేతలతో గడపాలని హింసిస్తున్నాడని, తాను ఎవరిని చూపిస్తే వారితో గడపాలని టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను ముక్కలుగా నరుకుతానని బెదిరిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈ మహిళ చేసిన ఆరోపణలతో ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతలు ఈ ఆరోపణలపై స్పందించి.. అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. అరక్కోణం జిల్లాకు చెందిన 20 ఏళ్ల కళాశాల విద్యార్థిని అయిన ఆ మహిళ, డీఎంకే యువజన విభాగం డిప్యూటీ సెక్రటరీ అని చెప్పుకునే దేవసేయల్ అనే తన భర్త ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన కుటుంబ సభ్యులను కాల్చి చంపుతానని బెదిరించాడని కూడా చెప్పింది. ఆమె మాట్లాడుతూ.. "కాలేజీకి వెళ్లే దారిలో అతను నాపై దాడి చేశాడు. నన్ను గాయపరిచాడు, నా ఫోన్‌ను పగలగొట్టాడు. నువ్వు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు, పోలీసులు నాకు మద్దతు ఇస్తారు అని బెదిరించాడు. అతని కారణంగానే నేను విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాను" అని ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. "20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకులతో పడుకోబెట్టడమే అతని పని. అతనిపై ఎప్పుడూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను ఫిర్యాదు చేస్తానని చెబితే, నన్ను ముక్కలు ముక్కలుగా నరికివేస్తానని బెదిరించాడు. కారులో నన్ను హింసించి, అతను చూపించిన వ్యక్తులతో పడుకోమని చెప్పాడు. అతని బెదిరింపులతో నేను నా ఇంటిని బయటికి రాలేకపోతున్నాను. దాంతో పరీక్షలకు హాజరు కాలేకపోయాను" అని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

# ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది



గువాహటి: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్ స్థితిగతులపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కల్లోలిత బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ క్రమంలోనే బలోచిస్థాన్ ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు హిమంత తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.

"బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది. పాకిస్థాన్‌లోని మొత్తం ఖనిజ సంపదలో 80 శాతానికిపైగా బలోచిస్థాన్‌లోనే ఉండగా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అక్కడ భారీగా రాగి- బంగారు నిక్షేపాలు కూడా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించని సుమారు 5.9 బిలియన్ టన్నుల ఖనిజం, 41.5 మిలియన్ ఔన్సుల బంగారం, 35 మిలియన్ టన్నుల రాగి కూడా ఉంది" అని హిమంత తెలిపారు.

ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్‌లో సుయ్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్లు 1952లో కనుగొనగా.. 2020 నాటికి పాకిస్థాన్‌కు సుమారుగా 56శాతం సహజ వాయువును అందిస్తోందని హిమంత బిశ్వశర్మ చెప్పుకొచ్చారు. బలోచిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవు 770 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగి ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వ రంగ ఉపాధిలో బలోచిస్థాన్ ప్రావిన్స్ వాటా కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు సమృద్ధిగా వనరులు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని వివరించారు. బలోచిస్థాన్‌లో వనరుల కొరత లేదు కానీ.. పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ అధికంగా ఉందని హిమంత ఆరోపించారు. కాగా.. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పాక్ ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు.

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ పాకిస్థాన్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ఆ దేశ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దేశంలోనే అత్యున్నత సైనిక హోదా అయిన 'ఫీల్డ్ మార్షల్' గౌరవాన్ని ఆయనకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జనరల్ ఆసిం మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా నియమించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ పదోన్నతి ద్వారా ఆసిం మునీర్ పాకిస్థాన్ సైనిక చరిత్రలో అత్యున్నత హోదాను అలంకరించిన కొద్దిమంది అధికారుల జాబితాలో స్థానం సంపాదించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్ తన సైన్యాధిపతికి ఇలాంటి ఉన్నతస్థాయి పదోన్నతి కల్పించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా సవాళ్ల నేపథ్యంలో సైన్యం పాత్ర కీలకంగా మారిన సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు..

# చిక్కుకుపోయిన వందలాది యాత్రికులు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్- మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితో పాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయకచర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్- మానస సరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. '50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయి' అని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను %ఎఎ.ప్రశీజ.అఅ%లో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది.

కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెటచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్- మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు. సాక్షాత్తూ పరమశివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం బ్రహ్మ ముహూర్తంలో దేవతలు స్నానమాచరించే ప్రాంతంగా విశ్వసించే మానస సరోవరం సరస్సూ అక్కడికి చేరువలోనే ఉంటుంది. టిబెట్‌లోని ఈ రెండు సుమనోహర పుణ్యక్షేత్రాలు హిందువులతో పాటు జైనులు, బౌద్ధులకూ అత్యంత పవిత్రమైనవి. ఏటా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కైలాస-మానస సరోవర యాత్రలో పాల్గొంటారు.

# విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి



వక్ఫ్ చట్టం 1995లోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయదలచుకుంటే, వాటిని కేవలం మూడు కీలక అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనం గుర్తించిన మూడు అంశాలకే ప్రస్తుత విచారణను కూడా పరిమితం చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ సమాధానాలను, అఫిడవిట్‌ను దాఖలు చేసిందని ఆయన గుర్తుచేశారు. అయితే, పిటిషనర్లు తాజాగా దాఖలు చేసిన లిఖితపూర్వక సమర్పణల్లో మరిన్ని కొత్త అంశాలను లేవనెత్తుతున్నారని, ప్రస్తుతానికి విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలని ఆయన అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ వాదనలను పిటిషనర తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ... సొలిసిటర్ జనరల్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించలేదు. విచారణ పరిధిని కుదించవద్దని వారు కోరారు. గతంలో ఏప్రిల్ 17న జరిగిన విచారణ సందర్భంగా బై-యూజర్ సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అదేవిధంగా, వక్ఫ్ బోర్డులలో ఎటువంటి కొత్త నియామకాలు చేపట్టబోమని కూడా అప్పట్లో కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించిన మూడు అంశాల్లో మొదటిది, వక్ఫ్ బై యూజర్ లేదా వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారానికి సంబంధించినది. ఇక రెండో అంశం, రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకించడం. మూడోది, వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను సర్వే కమిషనర్ నుంచి జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసే నిబంధనపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు.

## పాకిస్తాన్‌లో ఘంటసాలసాంగ్

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ లో ఓ ప్రాచీన ఆలయంలో మన ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన పాట వినిపించడం తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతోంది. గూఢచర్యం ఆరోపణలతో అరెస్టైన భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గతంలో షూట్ చేసిన ఓ వీడియో ద్వారా ఈ ఆసక్తికర దృశ్యం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో యూ ట్యూబ్ లో చక్కర్లు కొడుతోంది. సంబరంగా షేర్ చేసుకుని మరీ చూస్తున్నారు సంగీత ప్రియులు. హర్యానాలోని హిసర్ కి చెందిన 33 ఏళ్ళ జ్యోతి మల్హోత్రాకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో వీడియోస్ చేస్తుంటుంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో యూట్యూబ్ చానెల్ ఉంది. పహల్గాం దాడి జరగడానికి రెండు నెలల ముందు ఆమె కటాస్ రాజ్ గుడిలో ఓ వీడియో షూట్ చేసింది. అక్కడ శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. జ్యోతి ఆంజనేయుడి ఆలయంలోకి వెళ్లగానే అక్కడ తెలుగు పాట వినిపించంది. ప్రఖ్యాత గాయకుడు ఘంటసాల పాడిన భూకైలాస్ శినమాలో రాముని అవతారం పాట అది. రాముని అవతారం రఘుకుల సోముని అవతారం అంటూ ఆంజనేయుడి ఆలయంలో కూర్చుని ఓవ్యక్తి పాడుతున్న వీడియోని షూట్ చేసింది జ్యోతి. 50 నిముషాల 52 సెకెన్లు ఉన్న ఈ ట్రావెల్ వీడియోలో 6 నిముషాల 50 సెకెన్ల దగ్గర తెలుగు పాట మీరు వినొచ్చు. పాకిస్థాన్ కోసం గూఢచారిగా మారిందన్న ఆరోపణలతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేశారు. ఢిల్లీలో పాక్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ఆమె పాకిస్తాన్ కోసం గూఢచారిగా పని చేయటం ప్రారంభించిందనే ఆరోపణలున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనకు రెండు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి వీడియోస్ తీసినట్టు సమాచారం. ఆ సమాచారాన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడి జరగడానికి జ్యోతి పంపిన వీడియో కూడా కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్ని ఉద్రిక్తతక సమయంలోనూ ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో అధికారి డానిష్ తో టచ్ లో ఉన్నట్టు నిర్ధారణ అయింది. కేవలం పాకిస్థాన్ లో మాత్రమే కాదు.. జ్యోతి పలుమార్లు పాకిస్థాన్ లో పర్యటించింది, ఓసారి చైనా కూడా వెళ్లొచ్చినట్టు పోలీసులు వెల్లడించారు. దేశానికి సంబంధించిన సున్నితమైన విషయాలు పాకిస్తాన్‌కు చేరవేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ పై నెటిజన్లకు ఫోకస్ పెరిగింది. ఇందులో బాగంగా వీడియోస్ లో ఈ తెలుగు పాట వెలుగుచూసింది. పరాయిదేశంలో అందులోనూ పాకిస్థాన్ లో ఆలయంలో ఘంటసాల పాట వినిపించడం తెలుగువారిని ఆనందంలో ముంచెత్తుతోంది.

## 7 నెలలు.. 25 పెళ్లిళ్లు... భోపాల్‌లో పెళ్లి ముఠా


**జైపూర్ :** ఓ మహిళ కేవలం 7 నెలల్లోనే ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుంది. వామ్మో అంత మందిని ఎందుకు చేసుకుంది అని మీకు డౌట్ రావొచ్చు. ఆ పెళ్లిళ్ల వెనుక పెద్ద స్కామ్ ఉంది. అదేంటో తెలిస్తే.. పెళ్లి కానివారికి పెళ్లి సంబంధం వచ్చిందంటేనే గుండెలు జారిపోతాయ్. వయసు పైబడుతున్నా ఇంకా పెళ్లి కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు. భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను పెళ్లి చేసుకొని మోసం చేసినట్లు బయటపడింది. అయితే ఈ స్కామ్‌లో ఆ మహిళ ఒక్కతే కాదు.. ఆమె వెనుక పెద్ద గ్యాంగే ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు మకాం మార్చింది. భోపాల్‌లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల ముఠాతో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. ఒక మంచి పెళ్లి సంబంధం ఉందని చెప్పి అనురాధ ఫొటో చూపించేవారు. ఆ తర్వాత చట్టబద్ధంగా వివాహం జరిపించి, పెళ్లి చేసినందుకు భారీగా కమిషన్ తీసుకునేవారు. అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సినీ ఫక్కీలో ఓ కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా పంపారు. ఏజెంట్‌తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. డైరెక్ట్‌గా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో రోష్ని, రఘుబీర్, గోలు, మజ్‌బూత్ సింగ్ యాదవ్, అర్జున్ అనే మరికొందరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవికాలం మరోసారి పొడిగింపు



**దిల్లీ:** ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ కుమార్ దేకా పదవీకాలం మరోసారి పొడిగించారు. ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి ఉత్వర్తులు కూడా జారీ చేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కేసులను సమర్థంగా పరిష్కరించిన తపన్ కుమార్ పదవీకాలం గతేడాది పొడిగించారు. తాజాగా మరోసారి పొడిగించారు. జూన్ 2026 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన దేకా 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన గతంలో రెండు దశాబ్దాల పాటు ఐబీ ఆపరేషన్స్ విభాగానికి అధిపతిగా వ్యవహరించారు. 2008 ముంబయి 26/11 ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్‌కు బాధ్యత వహించారు.

## 'ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి': ఎంపీ ట్వీట్




బెంగళూరులో ఆదివారం (మే 18) ఉదయం 8:30 గంటల నుంచి సోమవారం (మే 19) ఉదయం 8:30 గంటల మధ్య 24 గంటల వ్యవధిలో 105.5 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం నగరాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రయాణం ఇబ్బందిగా మారింది, ఆఫీసులకు వెళ్లలేక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో బెంగళూరులోని అన్ని కంపెనీలు రెండు రోజులు వర్క్ ఫ్రమ్ సదుపాయం అందించాలని బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ట్వీట్ చేశారు. భారీ వర్షాల కారణంగా.. కాగ్నిజెంట్ కంపెనీ ఈరోజు (మే 20) తన ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోమ్ చేయమని చెప్పింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ.. బెంగళూరులో 40,000 మంది ఉద్యోగులను నియమించింది. ఇన్ఫోసిస్ ఇప్పటికే మూడు రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని అనుసరిస్తోంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టెక్ కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారీ వర్షం కారణంగా, సిల్క్ బోర్డ్.. రూపేన అగ్రహార మధ్య హోసూర్ రోడ్డును బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు ఈరోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు తాత్కాలికంగా మూసివేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.